

## పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 27**

మార్కాపురం లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న గిద్దలూరు శాసన సభ్యులు ముత్తు ముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రజా సమస్యలు, అట్టడుగు వర్గాల గొంతుకను ప్రభుత్వం దృష్టికి సమాజం దృష్టికి తీసుకొని వచ్చే పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఎన్డీయే ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహృదయభావంతో ఉన్నారని, పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తామంతా ముందుంటామన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పాత్రికేయులు ఎన్నొకష్టనష్టాలకోర్చి ఎండనక 'వాననక పని చేస్తారని వారి సమస్యల పరిస్కారానికి ఎన్డీయే ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందన్నారు నేటి పోటీ ప్రపంచం లో పాత్రికేయల మధ్య పోటీ పెరగడంతో వారు నిరంతర శ్రమ చేయాల్సి వస్తుందన్నారు వారి కోరికలు కూడా అంత పెద్దవేమీ కాదన్నారు ప్రభుత్వ పరిధిలో ని సమస్యలను పరిస్కారానికి తామంతా ముందుంటామని ఆశోక్ రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు ముత్తుముల విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు ఎంపీ మాగుంట లతో నియోజకవర్గ సమస్య పై చర్చించారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

### ప్రజలను చైతన్యవంతులు చేయడంలో

# జర్నలిస్టుల పాత్ర కీలకం

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 27**

సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యం చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సోమవారం మార్కాపురం టౌన్ లో జరిగిన ప్రకాశం జిల్లా ఏపీయూడబ్ల్యూజే సమావేశానికి విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డా శ్రీ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి. న్. విజయ్ కుమార్ , చీరాల శాసనసభ్యులు ఎం. ఎం. కొండయ్య , దామచర్ల సత్య ,యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తదితర నాయకులు ఉన్నారు. డా,,లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విలేకర్లకు జీతాలు ఉండవని.. సమాజం పట్ల ప్రజలకు అవగాహన పెంచి వారిని చైతన్యవంతులను చేయాలనే అభిరుచి మేరకు జర్నలిస్టులు వృత్తిలో కొనసాగుతారని తెలిపారు. దర్శి నియోజకవర్గంలో తాను రాజకీయ రంగప్రవేశం చేసినటప్పటి నుంచి ఇప్పటివరకు తన ప్రయాణంలో జర్నలిస్టులు సహాయ సహకారాలు అందించారని గుర్తు చేసుకున్నారు. సమాజంలో ఉన్న మంచి.. చెడుల గురించి తనకు తెలియజేస్తూ.. అప్రమత్తం చేస్తూ.. పాజిటివ్ దృక్పథంతో నియోజకవర్గం బాగుకోసం తాను కృషి చేయడంలో విలేకర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాను కట్టుబడి ఉంటానని తెలియజేశారు. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి ప్రదాత, అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలో 80 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం ముందుకు నడుస్తోందని చెప్పారు. ఏపీడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర నాయకత్వంలో ఐవీ సుబ్బారావు లాంటి అనుభవజ్ఞులు కమిట్మెంట్ గా పనిచేయడం, జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడటం అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ కృషికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. చిన్న, పెద్ద పత్రికలు.. చిన్న, పెద్ద ఛానళ్లు అని సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేశన స్థలాలు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు... గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారని, ఇళ్ళస్థలాల పంపిణీ పై మేనిఫెస్టో హామీని నిలబెట్టుకోలేక చేతులెత్తేసిన తీరును గొట్టిపాటి లక్ష్మి గుర్తు చేశారు. కనీసం మీడియా సమావేశాలకు దూరం పాటించారని.. జగన్ గారి సలహాదారుగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి అన్నీతానై జర్నలిస్టులతో మాట్లాడేవారని.. మీడియాను గౌరవించని నాటి ప్రభుత్వ తీరు అందరికీ తెలుసునన్నారు. కోవిడ్ సమయంలో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. గత రాజకీయ నాయకుల మాదిరిగా జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేసే నైజం తనది కాదన్నారు. జర్నలిస్టుల కష్టాలలో తాను తోడుగా ఉంటానని... జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తన కార్యాలయానికి వచ్చి నేరుగా తనను కలవచ్చని.. వారి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందిస్తానని.. దర్శిలో జర్నలిస్టు కుటుంబాలకు మెగా వైద్యశిబిరం నిర్వహిస్తామని తెలిపారు.




## ప్రభుత్వ అనుమతులేని ప్లాట్ లలో ఇల్లు నిర్మిస్తున్నారా??

## అయితే మీ కొంపమునిగి నట్లే!!

**పెన్ పవర్ గిద్దలూరు ఆగస్టు 27**

గిద్దలూరులో అనుమతులు లేని ఫ్లాట్లలో ఇల్లు నిర్మించి కొంతమంది ఇంటి యజమానులు నిలువునా నట్టేట మునిగారు. అనుమతి లేని ఫ్లాట్లలో ప్లాట్స్ కొనుగోలు చేసి ఇల్లు నిర్మించినవారు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు ఏపాటి చిన్నపాటి వర్షాలకురిసినా రోడ్లు కు అటూ ఇటూ డ్రైనేజీ వ్యవస్థ లేక చెరువుల తలపిస్తున్నాయి నీరు నిలువ ఉండటంతో ఆ మాడుగుల దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారి పోతున్నాయి దీంతో ఆ ప్లాటుల లో ఇండ్లు నిర్మించుకున్న వారు ఇంటి నుండి అడుగు బయట వేయలేక పోతున్నారు ఇక రాత్రి వేళల్లో వీధి దీపాలు లేక చిమ్మాచీకట్లలో అల్లాడుతున్నారు. అనుమతిలేని ప్లాట్లలో ఇండ్లు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి మౌలిక సదుపాయాలు కూడా అందవని అధికారులు గతంలో చాలాసార్లు హెచ్చరించారు కూడా అయిన కూడా ప్రజలు బ్రోకర్ల చెప్పే మాయమాటలు విని నమ్మి స్థలం కొని ఇల్లు నిర్మించి తీవ్రమని ఇబ్బందులకు గురవుతున్నారు అనుమతులు లేని ఫ్లాట్లలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు బిల్డింగ్ అప్రూవల్ కూడా ఎలా ఇస్తున్నారు? అనే విమర్శలు కూడా ఉన్నాయి. అధికారులు వాల్టా చట్టం తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా బోర్లకు అనుమతులు ఎలా ఇస్తున్నారనేది ప్రశ్నగాఉంది? ప్రజల నుంచి ప్రభుత్వ అనుమతులేని ప్లాట్ లలో ఇల్లు నిర్మిస్తున్నారా?? జర జాగ్రత్త!! గిద్దలూరులో అనుమతులు లేని ఫ్లాట్లలో ఇల్లు నిర్మించి కొంతమంది ఇంటి యజమానులు నిలువునా నట్టేట మునిగారు. అనుమతి లేని ఫ్లాట్లలో ఇల్లు నిర్మించినవారు చిన్నపాటి వర్షాలకు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేక చెరువుల తలపిస్తున్నాయి రాత్రి సమయాలలో వీధి దీపాలు లేక అల్లాడుతున్నారు. అనుమతిలేని ప్లాట్లలో ఇండ్లు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి ఇటువంటి మౌలిక సదుపాయాలు కూడా అందమని గతంలో అధికారులు చాలాసార్లు చెప్పిన కూడా ప్రజలు బ్రోకర్ల మాటలు విని ఇల్లు నిర్మించి తీవ్రమని ఇబ్బందులకు గురవుతున్నారు... అనుమతులు లేని ఫ్లాట్లలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు బిల్డింగ్ అప్రూవల్ కూడా ఎలా ఇస్తున్నారు??. అధికారులు వాల్టా చట్టం తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా బోర్లకు అనుమతులు ఎలా ఇస్తున్నారు? అని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు గిద్దలూరు నగరపంచాయతీ లో ఎలాంటి అనుమతులు 63 స్థలాలు 'ప్లాట్ల గుర్తించారు 'ఆ ప్లాట్ల కు డిటిపిసి 'ఉడా నుండి ఎలాంటి అనుమతులు లేవు ఈసర్వే నెంబర్లతో ప్లాటు కొని ఇల్లు నిర్మాణాలు చేసిన ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించటం లేదు నిబంధనల మేరకు భూమివినియోగం మార్పిడి జరిగిన అనంతరం తగిన అనుమతులు పొంది లే అవుట్ వేయాల్సి ఉంది నిబంధనల ప్రకారం రహదారులు సైడ్ కాలువలు ఇతర వసతులు కల్పించాలి 'కాకుండా సామాజిక అవసరాలకు 10 శాతం స్థలాన్ని కేటాయించాలి ఇలాంటి పలు నిబంధనల పాటించక అడ్డగోలుగా లేఅవుట్ లవేశారు స్థలం దారులు 'దళారులు మాయమాటలు చెప్పి ఆస్థలాలను అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారు దీంతో కో కోన్నోళ్లకు పాట్లు' అమ్మినోడికి కోట్లుఅన్న చందంగా ఉంది దీంతో పుట్టగొడుగుల్లా లేఅవుట్ లు వెలుస్తున్నాయి ఈ లేఅవుట్ లో స్థలం కొని ఇంటి నిర్మాణం చేసిన వారి పాట్లు వర్ణనాతీతం అమ్మినోడు నోట్లకట్టలను జేబులో పెట్టుకుని చేతులు దులుపు కుంటున్నారు గత ప్రభుత్వం హయాంలోనే ఈ వ్యాపారం జోరుగా సాగిందని అంటున్నారు.

# మహిళా సిబ్బంది ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 27**

మహిళా సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంరక్షణకై పాటుపడతామని జిల్లా ఎస్పి ఏ ఆర్ దామోదర్ అన్నారు. మంగళవారం డాక్టర్లచే పలు వైద్య పరీక్షల నిర్వహణ,ఉచిత మందుల అందజేసి మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం సమాజం బాగుంటుందనిజిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజా శేయస్సు కొరకు అహర్నిశలు పనిచేసే పోలీస్ సిబ్బంది ఆరోగ్య, సంరక్షణే ధ్యేయంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఒంగోలు పట్టణంలోని పలు హాస్పిటల్స్ వారి సహకారంతో మంగళవారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మహిళా పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్స్ వారి కుటుంబ సభ్యులకు, మహిళా సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ మెగా మెడికల్ క్యాంపులో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, గైనకాలజీ, కార్డియాలజీ, అర్థోపెడిక్,డెర్మటాలజీ, డెంటల్,ఆప్తమాలజీ, పీడియాట్రిక్,షుగర్,థైరాయిడ్, న్యూరో,జనరల్ సర్జరీ, బిఎండి టెస్ట్,ఈసీజీ,జనరల్ మెడిసిన్, మొదలైన విభాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్లు బృందంచే 263 మహిళా సిబ్బందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స చేసి ఉచితంగా మందులు అందించారు. మహిళలకు వచ్చే సెర్వికల్, గర్భాశయ ఇతర క్యాన్సర్ లక్షణాలు,తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, వ్యాక్సిన్ గురించి డాక్టర్ ప్రతిమా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, మహిళలు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినా కుటుంబ సభ్యులు బాధపడతారని గోప్యంగా ఉంచుతారని కావున ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే నిర్లక్ష్యం చేయరాదని,వెంటనే తగిన వైద్యం చేయించుకోవాలని సూచించారు.సిబ్బంది వారి ఆరోగ్య సంరక్షణ పట్ల తగినంత శ్రద్ధ వహించాలని,ఈ ఉచిత మెడికల్ క్యాంపులో వారి ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం మరియు సమాజం బాగుంటుందని,మహిళా సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి బారి స్థాయిలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.. ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే వచ్చిన వైద్య బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పోలీస్ ఐ.డి కార్డు ద్వారా 3 సంవత్సరాలు వరకు రూ.100 విలువ గల ఓ.పి ద్వారా తమ హాస్పిటల్ లో చూపించుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు శ్రీరామ్ హాస్పిటల్ వారు గత మెడికల్ క్యాంప్ లో తెలియజేసి ఉండగా వెంకట రమణ హాస్పిటల్ వారు పోలీస్ ఐ.డి కార్డు ద్వారా 3 సంవత్సరాలు ల్యాబ్ టెస్ట్ లపై 30%, కంటి అద్దాలపై 25% రాయితీలు,అలాగే ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారు డాక్టర్ కన్సల్టేషన్ పైన 50% డిస్కౌంట్, యూనిట్ లో చేసే ల్యాబ్ పరీక్షల పైన 25% డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఈ మెడికల్ క్యాంపులో తెలిపారు.. ప్రసాద్ హాస్పిటల్ వారు ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి (అడ్మిన్) కె.నాగేశ్వర రావు,ఏ ఆర్ ఏ ఎస్ పి అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు,ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్,ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర,తాలూకా సిఐ అజయ్ కుమార్,ఆర్ఐలు రమేష్ కృష్ణన్,రమణారెడ్డి, సీతారామరెడ్డి,పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డాక్టర్లు ప్రతిమా,ఆంజనేయులు రెడ్డి, భారతి కొల్ల వెంకట రవీంద్రారెడ్డి,మువ్వల జోత్స్న, శ్యామసుందరి,మన్నం వీరయ్య చౌదరి హాస్పిటల్ డాక్టర్ వీరయ్య చౌదరి ( స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఐ.హెచ్ఏ అండ్ జాయింట్ సెక్రెటరీ ఆఫ్ ఏపీ నర్సింగ్ హోమ్ అసోసియేషన్), వెంకట రమణ హాస్పిటల్ డాక్టర్లు సుబ్రహ్మణ్యేశ్వరి, సందీప్,ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్లు జయ శేఖర్,త్రిలోచన్ సాయి,మహేష్ స్పయిన్ సెంటర్ డాక్టర్ దివ్య వారి సిబ్బంది మరియు 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.









# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

## ఎస్ఐ నరసింహారావు -వాహనదారుల తో అవగాహన ర్యాలీ

## ప్రతి ఒక్కరిలో మార్పు రావాలి మీ విలువైన ప్రాణాలు కాపాడుకోండి





**పెన్ పవర్, కంభం ఆగస్టు 27**

ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని మీ ప్రాణాలు మీరే కాపాడుకోవాలని కంభం ఎస్సై బి. నరసింహారావు అన్నారు. మంగళవారం కందులా పురం సెంటర్ నుండి కంభం బస్టాండ్ వరకు పోలీసులు మాజీ ఆర్మీ ఉద్యోగులు ఇతరులతో హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణప్రాయం నుండి బయట పడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. ఎంతో మంది హెల్మెట్ లేక ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులు తన ప్రాణాలను కోల్పోయిన వారు ఎంతో మంది ఉన్నార న్నారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని గుర్తు చేశారు. రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రతిరోజు ఏదో ఒక స్థలంలో ద్విచక్ర వాహనంపై పడి తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. వాహనదారులు మీ భద్ర కు మీరే కారకులన్నారు .ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరు ముఖ్యమని మీ ప్రాణాలను కాపాడుకునేందుకు హెల్మెట్ అనేది కేవలం తక్కువ ధరకే వస్తుంది అన్నారు. ఈ విషయాలన్నీ వాహనదారుల భద్రత కోసం చెప్తున్నాను తెలుసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన వారిని ఆదుకుంటాం

### సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి







**పెన్ పవర్ స్టాప్ రిపోర్ట్ బాపట్ల ఆగస్టు 27**

కట్టపై ఉంటున్న 9 కుటుంబాల వారికి ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ నూతన దుస్తులు ,కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల శ్రీనివాసరెడ్డి ,శవనం శివరామకృష్ణారెడ్డి ,ఎట్రా నాగిరెడ్డి, మద్దాల ముసలయ్య ,ఎట్రా హరిప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రాలను అందజేసిన శాసనసభ్యులు కావ్య



**కావలి పెన్ పవర్ ఆగస్టు 27**

తెలుగుదేశం పార్టీ యాప్ ని అత్యధికంగా వినియోగించి సామాజిక మా0ధ్యమాలలో తెలుగుదేశం పార్టీకి అనంత ప్రచారం కల్పించిన అంబటి కిషోర్ చౌదరి ప్రళయకావేరి, సాయి శివరాం, దేవరపాటి నాగేశ్వరరావు కావలి జగన్మోహన్రావు తటవర్తి సాయిచరణ్, పట్నంబాలకృష్ణ, నక్కలరవి, కంచర్ల సీతారాములకు తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా సంతకం చేసి పంపిన ప్రశంసా పత్రాలను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మంగళవారం స్థానిక ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే పార్టీ కార్యక్రమాలను సామాజిక మాంధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేసి విస్తృతంగా ప్రజల్లోకి ఈ ప్రచారాన్ని తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నిర్మిస్తున్న 5జి సెల్ టవర్ సంస్థ పై చర్యలు తీసుకోవాలి





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 27**

భట్టిప్రోలు పంచాయితీశివారు అద్దేపల్లి గ్రామంలో దళితవాడలో ఫైయిత్ టెంపుల్ వెనక నిర్మిస్తున్న ప్రయివేటు 5జిసెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వద్దని భట్టిప్రోలు తహశీల్ధారు మరియు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి మనోజ్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఇచ్చిన జీవో 334, 1994 చట్టంలో చేసిన నిబంధనలు ప్రకారం స్థానిక గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణానికి సమీపాన ఉన్న ఇంటి యజమానుల అనుమతి లేకుండా గ్రామస్తులు వ్యతిరేకిస్తున్న అక్రమంగా నిర్మిస్తున్న 5జి సెల్ టవర్ సంస్థ వారు మాకు అనుమతిలో ఉన్నాయని అబద్ధాలు చెప్పి సెల్ టవర్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజల నివాసప్రాంతాలకు 300 నుండి 500 మీటర్ల దూరంగా నిర్మించాల్సిన 5జి సెల్ టవర్ ను ఇళ్ల దగ్గర 20 మీటర్ల దూరంలో నిర్మించడం వల్ల దానినుండి వచ్చే రేడియేషన్ వల్ల పిల్లలు,ప్రజలు అనారోగ్యాలకు గురై క్యాన్సర్,తలనొప్పి, మతిమరుపు చర్మవ్యాధులు గురయ్యే ప్రమాదం ఉందిని,భవిష్యత్ తరాలు సంతానో త్పత్తిని కోల్పోయే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలు తెలియజేశాయన్నారు.రోజు పనిచేసుకుని జీవనం సాగించే పేదలు హాస్పిటల్స్ ఖర్చులను భరించలేరని దళితవాడలోని ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వవ ద్దని కోరడం జరిగిందన్నారు.వినతి పత్రం ఇచ్చినవారిలో సిపిఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ,బట్టు నాగమల్లేశ్వరరావు,దానియేలు కిరణ్,ఏసోబు,ఎలీషా,జార్జి,ప్రతాప్,ప్రసన్న కుమార్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## బేస్తవారిపేటలో హెల్మెట్స్ అవగాహన బైక్ ర్యాలీ

### బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి





**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 27**

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు బేస్తవారిపేట లో ఎస్సై రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు మరియు పోలీస్ స్టేషన్ నుండి ఆర్కే నగర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్స్ గురించి అవగాహన కార్యక్రమం మరియు బైక్ పై ర్యాలీ నిర్వహించడం జరిగింది.టువీలర్స్ వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్లు ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వుంటుందని తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తలకు హెల్మెంట్ లేని కారణంగా ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని తలకు హెల్మెట్ ఉండడంవల్ల ప్రమాదం జరిగినప్పుడు తలకు ఎలాంటి గాయాలు కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు.ఈ కార్యృమంలో ఎస్సై రవీంద్ర రెడ్డి, నారాయణరెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ పాసిం సునీల్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన గాలి మురళి నాయుడు



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగస్టు 27**

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు గూడూరు లోని అశోక్ నగర్ నందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసి బోకే దుశ్యాలువాలతో సన్మానించడం జరిగింది. అనంతరం పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ, గతంలో నెల్లూరు లోని విఆర్ లా కాలేజీ నందు మనమందరం ఎల్.ఎల్.బి చదివే రోజుల్లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో లా చదువుతున్నప్పుడు, మున్సిపల్ చైర్మన్ టికెట్ రావడం తెలుగుదేశం హయాంలో గెలుపొందారు. మళ్లీ చంద్రబాబు నాయుడు గారు సహకారంతో ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్, మాజీ పెంచలకోన దేవాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ తానం కి నానాజీ, సహకారంతో ఎమ్మెల్యే గా గెలుపొందిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు రూరల్ పార్టీ అధ్యక్షులు వెంకటరామరాజు, కిసాన్ మోర్చ నాయకుడు గాలి ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు బిజెపి మండల అధ్యక్షులు వేదాం కృష్ణయ్య, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు యన్నం విజయ్ భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.


## పొదిలి ఎస్ ఐను కలసిన బెల్లంకొండ శ్రీనివాసరావు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 27**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వీ వేమనను మంగళవారం నాడు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, జిల్లా తెలుగుదేశం నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువా తో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి, తమ శు భాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో బెల్లంకొండ శ్రీనివాసరావు తో పాటు వీరిశెట్టి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, అక దమిక్ డైరెక్టర్ వి కృష్ణంరాజు, తెలుగుదేశం నాయకులు కే రవి కుమార్ రెడ్డి, ఎన్ దిబ్బారెడ్డి, జనసేన నాయకులు భార్గవ్ నాయుడు తదితరులు కూడా ఉన్నారు.

## దశాబ్దాలుగా భూమిపై అనుభవం ఉన్న రైతుకే న్యాయం చేయాలి!



**పుంగనూరు ఆగస్టు 27, (పెన్ పవర్)**

దశాబ్దాలుగా భూమిపై అనుభవం ఉన్న రైతుకే న్యాయం చేయాలని మంగళవారం పుంగనూరు నియోజకవర్గ పరిధి చౌడేపల్లె మండలం తహసీల్దార్ కు దిగువపల్లె గ్రామానికి చెందిన రైతు సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ..తన తండ్రి వారసత్వంగా వచ్చిన సెటిల్మెంట్ మరియు అసైన్డ్ వ్యవసాయ భూమిని గ్రామపెద్దల సమక్షంలో నేను,మా అన్న సమంగా బాగ పరిష్కారము చేసుకొన్నామన్నారు.అనంతరం ఈభూమిలో సుమారు 30సంవత్సరాలు అనుభవంలో ఉన్నాను. అయితే ఇందులో నా భాగానికి సంబంధించి ఇచ్చిన సర్వే నెంబర్ 532 నందు 4ఎకరాల 25సెంట్లు అసైన్డ్ భూమిని,తప్పుడు రికార్డులు సృష్టించి నాకు అన్న అయిన జయచంద్రా బహుమతి కింద తన భార్య సవిత పేరుతో రెవెన్యూ రికార్డులో నమోదు చేయించారు. 30సంవత్సరాలు ఈ భూమిలో అనుభవం ఉన్న నన్ను రెవెన్యూశాఖ అధికారులు ఎవరూ సంప్రదింపులు చేయకుండా,మరియు నా అనుమతి లేకుండా ఏకపక్షంగా అధికారులు వ్యవహరించి ఇటువంటి చర్యలకు పాల్పడిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని లేని పక్షంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళతానని ఆయన హెచ్చరించారు.

## సాధనమండలిలో భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 27**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమంలో మంగళవారం కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో బ్రహ్మ విద్యాశ్రమం అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఉదయం తిరుమల-తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ వారి సహకారంతో "గోపూజ" నిర్వహించారు. అనంతరం జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మకు పురుష సూక్తులతో అభిషేకములు జరిగాయి. నారాయణోపనిషత్తు శ్రీకృష్ణ చాలీసా మధురాష్టకం పారాయణ నిర్వహించిన అనంతరం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సహకారంతో సంకీర్తన కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం 12 గంటలకు"ఉట్టి" మహోత్సవం మరియు కోలాటం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగ సముద్రం ఎస్.ఐ.గా మహమ్మద్ సుభాని

### వి.ఆర్.కు వెళ్లిన బాజీ బాబు

లింగసముద్రం పెన్ పవర్, ఆగస్ట్ 27:నెల్లూరు జిల్లా పరిధిలో పని చేస్తున్న 10 మంది ఎస్.ఐ లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా కందుకూరు నియోజక వర్గం లోని లింగసముద్రం ఎస్.ఐ. బాజీ బాబును నెల్లూరు వి.ఆర్.కు బదిలీ చేసి, ఆయన స్థానంలో నెల్లూరు నగరంలో ఉన్న బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్.మహమ్మద్ సుభానీని నియమించారు. అదేవిధంగా గుడ్లూరు ఎస్.ఐ.గా పని చేస్తున్న బి.లక్ష్మణ రావును నెల్లూరు రూరల్ ఎస్.ఐ.గా బదిలీ చేశారు. అయితే గుడ్లూరు పోలీస్ స్టేషన్ కు ఇంకా ఎస్.ఐ.ను నియమించ లేదు.

## క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్రాగా పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 27:**

క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్ర కార్యక్రమానికి నాంది పలికిన ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలను సెప్టెంబర్ 2 న ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించాలని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ కోరారు.ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ పవన్ కళ్యాణ్; జన్మదినం రోజున వేడుకలు,సహాయ కార్యక్రమాలు మాత్రమే కాకుండా రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్ర గా మార్చేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమం తో పాటు మీ ప్రాంతాన్ని పరిశుభ్రంగా చేసే కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా జన సైనికులకు,పవన్ కళ్యాణ్; అభిమానులకు ఆమె పిలుపునిచారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి మనిషి తన జీవితంలో కనీసం 100 మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రముగా తీర్చిదిద్దేనందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆ విధంగా పవన్ కళ్యాణ్ ఆశయాలు కనుగొనంగా క్లీన్ అండ్ గ్రీన్ రూపొందించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధపడాలన్నారు. ప్లాస్టిక్ భూముల కరగటానికి కనీసం వందేళ్ళు పడుతుంది అలాంటి ప్లాస్టిక్ న విస్మరించినందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పవన్ కళ్యాణ్ గారికి ఎంతో ఇష్టమైన పచ్చదనాన్ని ఆక్సిజన్ అందించే మొక్కలను నాటించేందుకు సెప్టెంబర్ 2న శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆరోజు పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మరియు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు లు వీడియో ద్వారా సమీక్షిస్తారని ఆమె తెలిపారు. సామాజిక ప్రాంతాల్లో స్వచ్ఛత-రోడ్డు ఇరువైపులా పచ్చదనం ఉట్టి పడేలా,ప్రజలు మెచ్చేలా అందరికీ నచ్చేలా పచ్చదనాన్ని పెంచేలా, కార్యక్రమం ఉండాలని అనురాధ సూచించారు.

## పనుకుమడుగు గూడెంలో పీఎం జన్మన్ కార్యక్రమం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 27**

మండలంలో పనుకుమడుగు చెంచుగూడెం నందు పీఎం జన్మన్ కార్యక్రమంనకు మండల నోడల్ ఆఫీసర్ అయినటు దేవంటి దోర్నాల మండల పరిషత్ అధికారి ఎం నాసర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా అయినటువంటి ప్రాజెక్టు హార్టికల్చర్ ఆఫీసర్ కే ధనుంజయ్ గారు మాట్లాడుతూ పీఎం జన్మన్ లో భాగంగా గిరిజనులకు 11 రకాల అందరికీ పక్కా ఇల్లులు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, గ్రామ గ్రామానికి రహదారులు, ప్రతి ఇంటికి విద్యుత్తు, అందరికీ విద్య నాణ్యమైన విద్య, నైపుణ్య వికాశా%ళి%, అందరికీ ఆరోగ్యం, అందరికీ పౌష్టిక ఆహారం, జీవనోపాదులను మెరుగుపరచటం, ప్రచార సాధన సౌకర్యాలు కల్పించటం మొదలగు అటువంటి గురించి వారికి తెలియజేయడం జరిగినది. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ అధికారి అయినటువంటి ఎం నాసర్ రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి 11 రకాలను అందించే మౌలిక సదుపాయాల అన్నింటిని మండలంలోని చెంచుగూడెంలోని చెంచులకు అందరికీ అందే విధంగా చేస్తానని చెంచు ప్రజలకి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐటిడిఎంజిఎన్ఆర్ఇఎస్ సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్ మేజర్ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు గారు వెలుగు కోఆర్డినేటర్ కొండే పోగు మోహన్ గారు సచివాలయం 4 సిబ్బంది ఆదర్శ ఎన్జీవో కరుణాకర్ మొదలగు వారు పాల్గొనడం జరిగినది.





## పదిమందికి చేసే మేలు ఎప్పటికీ

# మనల్ని కాపాడుతునే ఉంటుంది

### పుట్టినరోజు సందర్భంగా వేణుగోపాలుడి ఆలయంలో వెంకటకుమారి పూజలు: ప్రత్తిపాటి వెంకటకుమారి






















**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 27:**

అవసరంలో ఉన్న పదిమంది చేసే సాయం, మేలు ఎప్పటికీ మనల్ని చల్లగా కాపాడుతునే ఉంటుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి. గిట్టనివారు, వ్యతిరేక ప్రభుత్వాలు ఉన్నప్పుడు తమ కుటుంబాన్ని ఎన్నివిధాలుగా ఇబ్బంది పెట్టాలని చూసినా ప్రజలకు చేసిన మంచి, తాము బావుండాలనే వారి దీవెనలే కాపాడుతూ వస్తున్నాయన్నారు. మంగళవారం తన జన్నదినం సందర్భంగా యడ్లపాడు మండలం చెంఘీజ్‌ఖాన్‌పేటలోని చారిత్రక వెన్నముద్దల వేణుగోపాలుడి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు కోసం ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. నవనీత బాలకృష్ణునికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం చెంఘీజ్‌ఖాన్‌పేటలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్‌ను వెంకటకుమారి కట్ చేశారు. చిలకలూరిపేట ఆర్యవైశ్య కల్యాణ మండపంలోని శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వెంకటకుమారికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన ఆమె ప్రత్తిపాటి కుటుంబానికి చిలకలూరిపేట నియోజవర్గానికి అన్న అను బంధానికి తన భర్త సుదీర్ఘ రాజకీయ ప్రస్థానమే ఒక నిదర్శనం అన్నారు. పిలిస్తే పలుకుతూ అండగా ఉండబట్టే దాదాపు మూడు దశాబ్దాలుగా తమ కుటుంబాన్ని ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారన్నారు.

## నాయి బ్రాహ్మణ విద్యార్థులు ప్రతిభా అవార్డుల స్కాలర్షిప్ లకు దరఖాస్తు చేసుకోవాలి



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 27:**

ఉమ్మడి ప్రకాశం జిల్లా పేద నాయీబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థుల జిల్లా ప్రతిభ అవార్డులు ఉపకార వేతనానికి అప్లికేషన్ లు పెట్టుకోవాలని రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఉద్యోగ సంఘం కార్యదర్శి కరేటి వెంకటేశ్వర్లు తెలియజేశారు .కందుకూరు పట్టణంలో పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన నాయీబ్రాహ్మణ సేవాసంఘం,నాయీబ్రాహ్మణ వృత్తి ,కళాకారుల సంఘం, ఉద్యోగుల సంఘం ఆర్ యంపి-పియంపి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొని పాంప్లేట్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వల్లూరు కోటేశ్వరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంఘం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తమవంతు చేయూత అందిస్తున్నామని ,ఈ కార్యక్రమానికి వల్లూరి కోటేశ్వరావు ఫ్యామిలీ తరఫున 5000 రూపాయలు ప్రకటించారు.అదేవిధంగా పట్టణానికి చెందిన రియల్టర్ గోనుగుంట వేణు 5116 రూపాయలు అందించారు. అక్టోబర్ ఆరవ తేదీ ఆదివారం ఒంగోలులోని కాపుకళ్యాణ మండపంలో నిర్వహించే ప్రతిభా పురస్కారాలకు తమ యొక్క అప్లికేషన్లు ఒంగోలు నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న శ్రీ రాఘవ బుక్ డిఫో నందు అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు పిల్లుట్ల సుధాకర్ నాయీ బ్రాహ్మణ రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు నిడమానూరు ఎలమంద రావు జిల్లా ఆర్ఎంపీ - పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు ద్రోణాదుల సింగయ్య కందుకూరు రిటైర్డ్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి మున్నంగి రాంబాబు,రాచపూడి శంకర్ కరేటి వెంకటేశ్వర్లు కరేటి రాంబాబు ,గోనుగుంట వేణు వల్లూరు సాంబయ్య జరుగుమల్లి మనోజ్ ,వెంకట ముని ప్రసాద్ గారు, కొచ్చర్ల మహేష్ కరేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దుష్ట సంహారం కోసం

# శ్రీకృష్ణ అవతారం



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 27:**

దుష్ట సంహారం కోసం ఆ శ్రీమన్నారాయణు డు అవతార పురుషుడని మానేపల్లి శైలజా కుమారి అన్నారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నారాయణుని అవతారాల్లో ముఖ్యమైనటువంటివి దశావతారాలు.ఆ దశావతారాల్లో ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణ అవతారం కృష్ణ పరమాత్మ దేవకి- వసుదేవులకు అష్టమ సంతానంగా జన్మించాడన్నారు.జగద్గురు ప్రబోధించిన భగవద్గీతను ప్రసాదించాడని తెలిపారు.అటువంటి ఆ జగద్గురువు ఆ పరమాత్మ వ్యాపించినటువంటి ఆ శ్రీమన్నారాయణుడు శ్రీకృష్ణునిగా జన్మించిన రోజు శ్రీ కృష్ణాష్టమిఅన్నారు.ఈ కృష్ణాష్టమి ని పురస్కరించుకొని భట్టిప్రోలు శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో సాయంత్రం శ్రీ పద్మావతి శ్రీనివాసా భజన మండలి భట్టిప్రోలు వారిచే భజన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ట్రస్టీ మానేపల్లి వెంకట శ్రీనివాస్-ధర్మపత్ని మానేపల్లి శైలజ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. భజన మండలి ఆర్గనైజర్ లు తూనుగుంట్ల చాముండేశ్వరి,కోట సంధ్యారాణి సారధ్యంలో జరిగిన భజన కార్యక్రమంలో తూనుగుంట్ల కన్యాకుమారి,మాటూరు గృహలక్ష్మి,బూర్లే ధనలక్ష్మి,యశోదాదేవి, మానేపల్లి శశికళ, పాలకుర్తి నిర్మల పాల్గొన్నారు.

# కావలి రూరల్ ప్రాంతవాసులకు శుభవార్త చెప్పిన శాసనసభ్యులు కావ్య

## ఆనందంలో కావలి రూరల్ ప్రాంత ప్రజానికం





**కావలి పెన్ పవర్ ఆగస్టు 27**

కావలి పట్టణం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కావలి పట్టణాన్ని అభివృద్ధి పరిచేందుకు రోజురోజుకు ముందడుగు వేయుచున్నారు. కావలి రూరల్ మండలం ప్రాంతమైన తుమ్మలపెంట, అన్నగారి పాలెం, ఒట్టూరు, సముద్ర తీరంలో ఉన్న గ్రామాలు నిత్యము కావలి పట్టణానికి కొన్ని వందల వాహనాలు రాకపోకలు జరుగుతుంటాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నోసార్లు ప్రతిపక్ష నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు రోడ్డు గురించి ఎన్నో పోరాటాలు చేశారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రం తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని సాధించింది. కావాలని నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో కావలి నియోజకవర్గం ప్రజలు ఏరి కోరి గెలిపించుకోవడం జరిగింది. ఎందుకంటే కావ్య కృష్ణారెడ్డి అంటే ఒక నమ్మకం అనే ఉద్దేశంతో అభివృద్ధి చేయగల శక్తి సామర్థ్యాలు గల సమర్థుడని నియోజకవర్గ ప్రతి వర్గము ఆయనకు వెన్నంటి ఉండి గెలిపించారు. అదే నమ్మకంతో ఈరోజు కావలి నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు. అలాగే సెప్టెంబర్ 1వ తేదీన కావలి ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన ముహూర్తం ప్రారంభమైంది. 9 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి మహిళల చేత శంకుస్థాపన చేయించి, డిసెంబర్ 31 నాటికి తుమ్మలపెంట రోడ్డు పనులు పూర్తి చేస్తామని, కావలి శాసనసభ్యులు ఈరోజు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మండలములో ఉన్న గ్రామాల్లోని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాదయాత్ర రోజు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పట్టణవాసులు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట్రావు, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శులు జ్యోతి బాబురావు, మొగిలికల్లయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ పొతుగంటి అలేఖ్య, తిరువీధి ప్రసాద్, మస్తాన్ ,రఫీ, దేవకుమార్, రూరల్ మండలం నాయకులు జనసేన నాయకులు సమ్మన వెంకటసుబ్బయ్య, బొబ్బసాయి,విటల్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్ట్ 27**

కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా స్థానిక మాతా కాన్వెంట్ నందు భట్టిప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షులు బుర్లె సుబ్బారావు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా చిన్నారులచే కృష్ణుడు వేష ధారణ చేయించి,విద్యార్థుల చే "ఉట్టి" కొట్టించడంజరిగింది. చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీచేశారు. ఉట్టి కొట్టిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కూరాళ్ళ రవికుమార్, కొత్త నాగ వెంకట రవితేజ, బూర్లె వెంకట చంద్రశేఖర రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మ నిస్తుంది

### ద్వి చక్ర వాహనాల ను హెల్మెట్ ధరించి నడపాలి

### సీఐ సురేష్ ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ







**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 27**

గిద్దలూరు అర్బన్ సర్కిల్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణం లోని రాచర్ల గేటు సెంటర్లో హెల్మెట్స్ గురించి అవగాహన కార్యక్రమం ను మంగళవారం నిర్వహించారు అంతకు ముందు హెల్మెట్ లు ధరించి పట్టణం లో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా అర్బన్ సీఐ సురేష్ మాట్లాడుతూ 2 వీలర్స్ వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్లు ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వుంటుందని తెలిపారు. ఈ కార్ర్యమంలో గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకుపాటి నోహిత్ పుట్టినరోజు సందర్భంగా నారాయణస్వామి దేవస్థానం నందు వాటర్ ఫ్రిజ్ బహుకరణ



**పెన్ పవర్ పామూరు ఆగస్ట్ 27**

పామూరు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపిటిసి డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ గారి కుమారుడు ఆకుపాటి నోహిత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నోహిత్ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు చేయించి, తదుపరి కొమ్మినేని వంశస్తులైన ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఆఫీసునకు కార్యనిర్వహణాధికారి శ్రీ గిరి రాజు నరసింహ బాబు గారి సమక్షంలో వాటర్ ఫ్రిజ్ సమర్పించారు, ఈ సందర్భంగా వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని ఆదినారాయణ, వెంకట్రావు గారు దాతలు ఆకుపాటి వెంకటేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు అనంతరం నెల్లూరు జిల్లాలోని ఏ ఎస్ పేట దర్గాలో కందూర్ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి కేక్ కటింగ్ చేశారు.జన్మదిన వేడుకలలో ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సభ్యులు మరియు ఆకుపాటి మిత్ర బృందం పాల్గొన్నారు.



# గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న వైసీపీ కనిగిరి నియోజవర్గ ఇంచార్జి దద్దాల



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 27**

ఒంగోలులో హనుమంతునిపాడు మండలం నారాయపల్లి గ్రామానికి చెందిన కేతనబోయిన కాశయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా మంగళవారం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవ కార్యక్రమంలో కనిగిరి వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గోని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, మండల బిసీ నాయకులు మద్ది తిరుపతయ్య, గాయం వినయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ మధు, చింతం శ్రీను, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమావేశం

**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 27**

జిల్లా వ్యాపితంగా వున్న రైస్ మిల్లుల సమావేశం మంగళవారం జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రొనంకి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా పౌర సరఫరా అధికారి ఉదయ భాస్కర్ రైస్ మిల్లుల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు,కేంద్ర ప్రభుత్వం పోర్టల్ లో స్టాక్ వివరాలు ఆన్లైన్ నమోదు చేసే విధానం ఉదాహరణ తో వివరించారు. అనంతరం జాయింట్ కల్కెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు పారదర్శకంగా నిల్వలు వెల్లడించాలని ఏవిధమైన పొరపాట్లకు తావు ఇవ్వరాదని హెచ్చరించారు. ఏ క్షణంలో తనిఖీ చేసిన నిల్వలు సరిపోవాలని, మిల్లులలో యేవిధమైన రేషన్ బియ్యం నిల్వ ఉంచారాదని తెలియచేసారు. అవకతవకలకు పాల్పడవద్దు పాల్పడితే 6ఏ కేసులు నమోదు తప్పదుని హెచ్చరించారు. మిల్లర్లకు పెండింగ్ వున్నా అన్ని బిల్లులు పాస్ చేసామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా పౌర సరఫరా అధికారి లేదా జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ని సంప్రదించాలని తెలియచేసారు. ఈ సమావేశంలో జిల్లా సీఎంఆర్ మిల్లుల అధ్యక్షులు చుండూరు రవి, రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ ఇతర మిల్లర్లు సహాయ సరఫరా అధికారులు పుల్లయ్య రవి ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



# బుచ్చినాయుడు కండ్రిగ సీఐను కలసిన పసల రవి



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి, ఆగస్టు 27**

బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా తిమ్మయ్య పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం నాడు శ్రీ కాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు పి.ఆర్.వి బ్రిక్స్ అధినేత పసల రవి ఘనంగా సన్మానించడం జరిగింది.

# హెల్మెట్ ధారణ అన్ని విధాల శ్రేయస్కరం

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు స్పష్టం





**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 27**

వాహనదారులు తమ ప్రయాణాల్లో హెల్మెట్ ధరించడం అన్ని విధాల శ్రేయస్కరమని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు చెప్పారు. మంగళవారం సాయంత్రం పొదిలి పట్టణంలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకం పై అవగాహన ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాహన ప్రమాదాల్లో 95% మరణాలు కేవలం హెల్మెట్ వాడకపోవడం వల్లనే జరుగుతున్నాయని చెప్పారు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడుతూ, రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు సూచించారు వాహనదారులు తమ ప్రయాణాల సందర్భంగా తమ మీద కుటుంబాలు ఆధారపడి ఉంటాయని విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కోరారు జిల్లా ఎస్పీ దామోదర్, దర్శి డివైఎస్పి లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన హెల్మెట్ అవగాహన ర్యాలీ పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్, రథం రోడ్డు మీదుగా విశ్వనాధపురం వరకు సాగింది ఈ ప్రదర్శనలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన, సిబ్బంది తోపాటు పలువురు యువకులు కూడా పాల్గొన్నారు.

# పొదిలి మునిసిపల్ కమిషనర్‌కు మీడియా ప్రతినిధుల సత్కారం



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 27**

పొదిలి మున్సిపల్ కమిషనర్ ఎల్ చంద్రశేఖర రెడ్డిని మంగళవారం నాడు మీడియా ప్రతినిధులు పలువురు సత్కరించారు ఆయన బదిలీపై నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కమిషనర్ గా వెళుతున్నారు కాగా చివరిరోజైనా మంగళవారం నాడు ఆయన తన ఉద్యోగ బాధ్యతల నుండి వెళుతున్న సందర్భంగా మీడియా ప్రతినిధులు ఆయనను కలుసుకుని శాలువా, పూలదండలతో సత్కరించారు పొదిలి మున్సిపల్ కమిషనర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి చంద్రశేఖర రెడ్డి తన వృత్తి ధర్మం గా భావిస్తూ, పొదిలి నగర పంచాయతీని పారిశుద్ధపరంగా తీర్చిదిద్దారు అలాగే తాను చేస్తున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేస్తూ, వారి సహకారాన్ని కూడా పొందగలిగారు ప్రజలకు, అధికారులకు, పాత్రికేయులకు సన్నిహితంగా వ్యవహరిస్తూ, తనదైన శైలిలో ఉద్యోగ ధర్మానికి నూటికి నూరుపాళ్లు న్యాయం చేసిన వ్యక్తిగా చంద్రశేఖర రెడ్డిని అన్ని వర్గాలు మెచ్చుకుంటున్నాయి అలాగే బదిలీపై వెళుతున్న కమిషనర్ చంద్రశేఖర రెడ్డిని అన్ని వర్గాలు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాయి.

# నేత్రదానం చేయండి చిరంజీవులు అవ్వండి...

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి...

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 27**

39వ , జాతీయ నేత్రధాన పక్షోత్సవాలు సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ద్వారా బ్యానర్ ను నేత్రధాన ప్రతిజ్ఞ పత్రము, నేత్రధాన అవగాహన పత్రము ను అవిష్కరియించడమైనది. నేత్రదానం చేయండి చిరంజీవులు కండి , కంటికి కన్ను మీ సంకల్పం , కావాలి నేత్రదానం మన అందరికి ఆదర్శం , ఒకరి నేత్రదానం వల్ల ఇద్దరి జీవితాలలో వెలుగు నింపవచ్చు ప్రతి ఒక్కరు వారి కళ్ళను సరక్షించుకుంటు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సుచించారు... ప్రతిఒక్కరు మరణానంతరం నేత్రదానానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఆరోగ్య అధికారిని డా. విజయమ్మ, జిల్లా లెప్రసి అధికారిని డా . రమాదేవి, జిల్లా ఇతర అధికారులు పాల్గొన్నారు.




# రాగిపాటి వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

### టిడిపి మండల అధ్యక్షుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు,అడుసుమల్లీ ప్రభాకర్, మన్నెం రమణయ్య, ఐ టీడీపీ రామకృష్ణ, పసుపులేటి వెంకటేశ్వర్లు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 27**

పట్టణములోని అనిల్ గార్డెన్స్ నందు మంగళవారం స్టార్ మెడికల్స్ అధినేత రాగిపాటి కృష్ణ వారి కుమార్తె వెంకట సుమచంద్రిక వివాహ వేడుకల్లో టిడిపి మండల అధ్యక్షుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొన్న. అనంతరం పువ్వాడి వెంకటేశ్వర్లు వధువు వెంకట సుమచంద్రిక ని ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లీ ప్రభాకర్, మన్నెం రమణయ్య, ఐ టీడీపీ రామకృష్ణ, పసుపులేటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పొదిలి ఎస్ ఐ ను కలసిన

# డాక్టర్ ఇమామ్ సా



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 27**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వివేమనను మంగళవారం నాడు తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ, డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువా, పూలదండతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో డాక్టర్ ఇమాంసతోపాటు తెలుగుదేశం నాయకులు షేక్ ఖాసిం, షబ్బీర్, ఎస్ రహమాన్, షేక్ మస్తాన్, ఎస్ రఫీ తదితరులు ఉన్నారు.

# హెల్మెట్ ధారణతో ప్రాణ రక్షణ

ఎస్సై శివ బసవరాజు

వాహనదారుల తో అవగాహన ర్యాలీ



**పెన్ పవర్ త్రిపురాంతకం ఆగస్టు 27**

త్రిపురాంతకం మండలంలో ఎస్సై శివ బసవరాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. హెచ్పి పెట్రోల్ బంక్ నుండి ఆంజనేయ స్వామి టెంపుల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణప్రాయం నుండి బయట పడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. ఎంతో మంది హెల్మెట్ లేక ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులు తన ప్రాణాలను కోల్పోయిన వారు ఎంతో మంది ఉన్నార న్నారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని గుర్తు చేశారు. రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రతిరోజు ఏదో ఒక స్థలంలో ద్విచక్ర వాహనంపై పడి తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. వాహనదారులు మీ భద్ర కు మీరే కాపాడుకోవాలి .ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరు ముఖ్యమని మీ ప్రాణాలను కాపాడుకునేందుకు హెల్మెట్ అనేది కేవలం తక్కువ ధరకే వస్తుంది అన్నారు. ఈ విషయాలన్నీ వాహనదారుల భద్రత కోసం చెప్తున్నాను తెలుసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

**వేటపాలెం,పెన్ పవర్ ,ఆగస్టు 27**

వేటపాలెం రైల్వే స్టేషన్ సమీపంలోని మద్యాన్ని అక్రమంగా నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న ఒక మహిళను మంగళవారం ఉదయం వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు అరెస్టు చేసి 45 మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.మండల పరిధిలో ఎక్కడా మద్యం బెల్ట్ దుకాణాలు ఎవరూ నడపరాదని, నిరంతరం దాడులు నిర్వహిస్తామని ఎస్సై వెంకటేశ్వర్లు హెచ్చరించారు.



# ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలి

హెల్మెట్ రక్షణ కవచంగా పనిచేస్తుంది -ప్రమాదాలలో హెల్మెట్ ప్రాణాపాయం నుంచి కాపాడుతుంది

హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వారిభారీ జరిమానా చెల్లించక తప్పదు

గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య -తాటిచెర్ల మోటు వద్ద వాహనదారులకు హెల్మెట్లపై అవగాహన కల్పించిన పోలీసులు





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 27**

ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గిద్దలూరు రూరల్ సీఐ జె రామకోటయ్య ద్విచక్ర వాహనదారులను కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచనల మేరకు మంగళవారం గిద్దలూరు రూరల్ సిఐ జె రామకోటయ్య ఆధ్వర్యంలో కొమరోలు మండలం తాటిచెర్ల మోటు సమీపంలో అమరావతి రహదారి పై వాహదారులకు హెల్మెట్ల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఆ సందర్భంగా వాహనదారులతో పోలీసులు కలిసి హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడిపారు. ఆ సందర్భంగా సిఐ రామకోటయ్య వాహనదారులతో మాట్లాడుతూ, హెల్మెట్ రక్షణ కవచంగా పనిచేస్తుందని, దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనదారులను ప్రాణాపాయం నుంచి కాపాడుతుందని ఆయన తెలిపారు. హెల్మెట్ ధరించడం నిర్లక్ష్యం చేయటం మంచిది కాదన్నారు .కొందరు హెల్మెట్లు ఉన్నప్పటికీ వాటిని ధరించటానికి నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా తాము గుర్తించామన్నారు.ప్రమాదాలు చెప్పి రావని అందువల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపటం, త్రిబుల్ రైడింగ్ చేయటం, రోడ్డు నిబంధనలను పాటించకపోవడం, సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీస్తాయని ఆయన పేర్కొన్నారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా భారీ జరిమానా విధించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు .పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణ కే కాకుండా ప్రమాదాల నివారణకు, ప్రజల ప్రాణాల రక్షణకు కూడా తగు చర్యలు తీసుకుంటున్నారని ఆయన వివరించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు ,కొమరోలు, గిద్దలూరు పోలీసులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే... హెల్మెంట్ పునర్జన్మనిస్తుంది

సీఐ భీమా నాయక్, ఏ ఎస్ ఐ ముల్లా





**పెన్ పవర్ పామూరు ఆగస్టు 27**

అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మ ఇస్తుందని హెల్మెట్ లేని ప్రయాణం యమలోకానికి సోపానమని రహదారి భద్రత మన జీవితాలకు రక్షణ అని సిఐ భీమా నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక మమ్మీ డాడీ సెంటర్ నుండి హెల్మెట్ పై అవగాహన ర్యాలీ కార్యక్రమం ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ ప్రతిరోజు ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్ ప్రాముఖ్యత గురించి ప్రజలను అవగాహన కల్పిస్తున్నామని అన్నారు . ప్రమాద రహిత పామూరుగా నిలవాలని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహన డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు చాలామంది నిర్లక్ష్యంగా సెల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన ఘోరమైన ప్రమాదాలు జరుగుతున్నాయని, చాలావరకు రోడ్డు ప్రమాదలు మానవ తప్పిదం వలన జరుగుతున్నాయని అన్నారు. డ్రైవింగ్ సమయంలో తమ కుటుంబాలను గుర్తించుకోవాలని బాధ్యతయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు చాలావరకు నివారించవచ్చని ఆయన సూచించారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలలో తలకు తీవ్రమైన గాయలతో చాలామంది మరణిస్తున్నారని చెప్పారు. హెల్మెట్ ధరించడం వల్ల అటువంటి మరణాల నుంచి మనకు మనం కాపాడుకోగలమని అన్నారు. డ్రైవింగ్ వృత్తి చాలా బాధ్యతతో కూడుకున్నదని దయచేసి విలువైన ప్రాణాలు కాపాడాలని సీఐ భీమా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి భద్రత కోసం అదనపు చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వమే ముఖ్యమంత్రి కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్ కొనుగోలు చేయాలి

శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి, ఆగస్ట్ ,27**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత కోసం అదనపు చర్యలు తీసుకోవాలని శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని లగుర్తు చేశారు. ముఖ్యమంత్రి సురక్షితంగా ఉంటేనే, రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉంటారన్నారు. మంగళవారం నాడు ఓ ప్రకటన విడుదల చేసి బొజ్జల సుధీర్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భద్రత కోసం కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రవాణా కోసం భద్రతా కారణాల దృష్ట్యా పదేళ్లకు మించి వినియోగించిన హెలికాప్టర్ ను ఉపయోగించరాదని కోరారు. ఒక హెలికాప్టర్ రిపేర్ వచ్చిందని చెప్పి, మరొక హెలికాప్టర్ ను వినియోగించారు. తిరిగి వచ్చే సమయంలో తక్కువ ఎత్తులో రావడంతో ప్రమాదానికి గురికావడం జరిగింది. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా భద్రతా వైఫల్యం కారణంగానే హెలికాప్టర్ ప్రమాదానికి గురయ్యారని బొజ్జల అన్నారు. నారా చంద్రబాబు నాయుడు చాల అదృష్టవంతుడని, కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు. హెలికాప్టర్ కంటే రోడ్డు ప్రయాణమే ఎంతో మేలని పేర్కొన్న బొజ్జల, అవసరమైతే విమానంలో ప్రయాణించి, ఆ తరువాత రోడ్డు మార్గంలో గమ్యస్థానానికి చేరుకోవడం చాలా ఉత్తమమని చెప్పారు. హెలికాప్టర్ ప్రయాణం ఎప్పుడు తలకాయ నొప్పేనని, ఎయిర్ క్రాఫ్ట్ ఈజ్ ఆల్వేస్ సేఫ్ అని వ్యాఖ్యానించారు. విమాన ప్రమాదాల కంటే, హెలికాప్టర్ ప్రమాదాలే ఎక్కువ అని గుర్తు చేశారు. రెండు ఇంజన్లు కలిగి పదేళ్ల కంటే తక్కువగా వినియోగించిన హెలికాప్టర్ సేవలను మాత్రమే ముఖ్యమంత్రి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. అటువంటి హెలికాప్టర్ అందుబాటులో లేనప్పుడు ప్రయాణానికి చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాణాలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రయాణాల సందర్భంగా ఎటువంటి భద్రతా వైఫల్యాలు లేకుండా, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెలికాప్టర్ ప్రయాణాలను తగ్గించాలని, ఒక్కొక్కసారి అకస్మాత్తుగా వాతావరణం మారే అవకాశాలు లేకపోలేదని గుర్తు చేశారు. హెలికాప్టర్ ప్రయాణం ఎంత వీలైతే, అంతగా తగ్గించుకోవడం మంచిదని సూచించారు. అందరి సమయంతో పోలిస్తే ముఖ్యమంత్రి సమయం ఎంతో విలువైనదని, అంత మాత్రాన అత్యుత్తమమైన హెలికాప్టర్ అందుబాటులో లేనప్పుడు అందులో ముఖ్యమంత్రి ప్రయాణించడం ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని పేర్కొన్నారు.. ముఖ్యమంత్రి కోసం ఒక హెలిక్యాప్టర్ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తే మంచిదని బొజ్జల సుధీర్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రతలో భాగంగా హెలికాప్టర్ కొనుగోలు కోసం 50 కోట్ల రూపాయలు ఖర్చు చేయడమనేది పెద్ద ఖర్చు కాదని అన్నారు. ముఖ్యమంత్రి ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని 50 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం అనేది పెద్ద సమస్య కాదని పేర్కొన్నారు. హెలికాప్టర్లు ఎప్పుడు మంచివి అందుబాటులో ఉండాలి అంటే ఉండవని, అందుకే సొంతంగా రాష్ట్ర ప్రభుత్వమే ఒక హెలికాప్టర్ కొనుగోలు చేసి ముఖ్యమంత్రి ప్రయాణాలకు అందుబాటులో ఉంచడం మంచిదని బొజ్జల అన్నారు. ఈ తరహా సంఘటనలో పునరావృతం కాకుండా, భద్రతా వైఫల్యాలు తలెత్తకుండా ముఖ్యమంత్రి కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు.



## ఏపీ ప్రైవేట్, అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియే షన్ జిల్లాఅధ్యక్షునిగా యం.వి



**చీరాల, ఆగస్టు 27,పెన్ పవర్**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అండ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా, ప్రముఖ విద్యావేత్త, చీరాల శ్రీ గౌతమి విద్యా సంస్థల అధినేత యం.సిహెచ్. వెంకటేశ్వర్లు (యం.వి. సార్)ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయా రంగాల ప్రముఖులు అందరూ ఎంతో ఆత్మీయంగా యం.వి.సార్ అని పిలుచుకునే, యం.సిహెచ్. వెం కటేశ్వర్లు కు శుభాకాంక్షలు తెలి యజేశారు.ఈ సందర్భంగా యం.వి.సార్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు అండ్ ఎయిడెడ్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే ప్రవేట్ అండ్ ఎయిడెడ్ స్కూల్స్ అభివృద్ధికి, వాటి అభ్యున్నతికి, అంకితభావంతో కృషి చేస్తానన్నారు.

# చీరాల సెయింట్ ఆన్స్ తో ఏ.పి.ఐ.ఆర్.యం.ఓ.యు.

**చీరాల, ఆగస్టు 27,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజికు, ఏ.పి.ఐ.ఆర్.2 ప్రైవేట్ లిమిటెడ్ వారితో యం. ఓ.యు.(మెమొరాండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్ కుదిరినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీ మంతుల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలియజేశారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, ఏ పి ఐ ఆర్ మధ్య అవగాహ నా ఒప్పదం కుదిరినట్లు కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. ఏపీఐఆర్ ప్రతినిధులు ఆర్. గోపాల కృష్ణ ఫౌండర్, సి.ఇ.ఒ వారితో, సె యింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్ అండ్ టెక్నాలజీ వారికి అవగాహనా ఒప్పందం కుదిరి నట్లు తెలిపారు. ఈ అవగాహ నా ఒప్పందం(యం.ఓ.యు.) వలన, కళాశాల విద్యార్థులకు వి.యల్.యస్.ఐ, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఎ.ఐ.యం.ఎల్, డ్రోన్ టెక్నాలజీస్, రోబోటిక్స్, ఆటో మేషన్, ఎలక్ట్రికల్ వెహికల్స్ వంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ మొదలగు వాటిలో, కళాశాల విద్యార్థులకు అవగాహన క ల్పించుట, ఇంటర్న్షిప్, ట్రైనిం గ్, ప్రాజెక్టుల రూపకల్పనలో, ఏ పి.ఐ.ఆర్. విద్యార్థులకు అవకా శాలను కల్పిస్తారని ఇ.సి.ఇ. వి భాగాధిపతి డాక్టర్ డి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ అవగా హనా ఒప్పందం 10 సంవత్స రాలు అమలులో ఉంటుందని తెలిపారు. కళాశాల, ఏపిఐఆర్ ప్రైవేట్ లిమిటెడ్ తో యం. ఓ. యు.(అవగాహనాఒప్పందం) కుదిరిన సందర్భంగా, వివిధ వి భాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ,విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.



# అక్టోబరు చివరి నాటికి బైపాస్ రహదారి నిర్మాణం పూర్తి

### బొప్పూడి వద్ద బైపాస్ రహదారి పనులు పరిశీలించిన : మాజీ మంత్రి ప్రత్తిపాటి

### గత పాలకులు ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని, కమీషన్ డబ్బుల కోసం రెండేళ్లు ఈ ప్రాజెక్టును పూర్తిగా గాలికి వదిలేశారని ఆగ్రహం










**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 27**

ఈ ప్రాంత ప్రజలు చిరకాలంగా ఎదురు చూస్తోన్న సమస్యలకు పరిష్కారంగా, స్థానికంగా అభివృద్ధి ఊతంగా తలపెట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, నవంబర్‌లో ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అది ఒక్కసారి అందుబాటులోకి వస్తే చిలకలూరిపేటలో ట్రాఫిక్ కష్టాలు, ప్రమాదాలకు పూర్తిస్థాయిలో చెక్ పడుతుందన్నారు. మంగళవారం చిలకలూరిపేట మండలం బొప్పూడి వద్ద బైపాస్ రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పనుల పురోగతిని పరిశీలించారు. జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ అధికారులతో కలిసి పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం చెన్నై నుంచి కోల్‌కతా వెళ్లే 16వ నెంబర్ జాతీయ రహదారిపై చిలకలూరిపేట వద్ద బైపాస్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బొప్పూడి నుంచి తిమ్మాపురం వరకు 16.384 కిలోమీటర్ల మేర బైపాస్ రహదారి ఏర్పాటు చేస్తున్నారు. ఈ మార్గంలో 3చోట్ల పైవంతెనలు కూడా నిర్మిస్తున్నారు. బైపాస్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో ఆరులైన్ల రహదారి ఏర్పాటుతో పాటు బొప్పూడి నుంచి తిమ్మాపురం వరకు ఎడమ వైపు సర్వీసు రహదారి, ఆ పక్కన సైడ్ డ్రైన్, గోడ నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రమాదాల నివారణకు తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వ హయాంలోనే తాను మంత్రి ఉండగా ఈ బైపాస్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. జాతీయ రహదారి ఉన్నప్పుడు మళ్లీ బైపాస్ ఇవ్వకూడదని దేశవ్యాప్తంగా ఒక చట్టం చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 2014-19 మధ్య ఆనాడు రోడ్లు, భవనాలశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న శ్యాంబాబు కేంద్ర ప్రభుత్వంతో పోరాడి ఇక్కడ బైపాస్ తీసుకురావడం జరిగిందన్నారు. రహదారికి సంబంధించి చేసిన భూసేకరణలో 25% కాంట్రిబ్యూషన్ రాష్ట్ర ప్రభుత్వమే భరించే తొలి ప్రాజెక్టు దేశంలో ఇదేనని అన్నారు. జాతీయరహదారుల సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఉమ్మడిగా ఒక ఖాతా తెరిచి రైతుల నుంచి సేకరించిన భూములకు పరిహారం చెల్లించారని, అందులో 25 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరించిందన్నారు. ఈ బైపాస్‌కు ఒక చరిత్ర ఉందని, కేంద్ర మంత్రివర్గంలో ఆమోదం తెలిపిన ప్రాజెక్టు కూడా ఇదేనని పేర్కొన్నారు. గత పాలకులు ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని, కమీషన్ డబ్బుల కోసం రెండేళ్లు ఈ ప్రాజెక్టును పూర్తిగా గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి మంత్రి వైఖరితో రెండేళ్లు ఆలస్యమై ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, ప్రజలు తిరగబడడంతో ఆమెను ప్రశ్నిస్తే దిగొచ్చి గుత్తేదారుకు సహకరించారన్నారు. పరిహారం విషయంలో కూడా రైతులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. గోడ నిర్మాణం ఒకటి అసౌకర్యంగా ఉందని రైతులు తన దృష్టికి తీసుకొచ్చారని, ఆ విషయం కేంద్ర ప్రభుత్వం పరిగణనలో ఉందని, 3 మీటర్ల అవతల వదిలేస్తే ఎలాంటి సమస్యలు లేకుండా పోతాయని, ఆ బిల్లు ఆమోదం పొందిన తర్వాత బైపాస్‌కు సంబంధించిన గోడ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఈ బైపాస్ రహదారి దేశంలోనే ఉత్తమ ప్రొవిజినల్స్ ఉన్న రోడ్డు అని, గ్రీనరీ కూడా తీసుకొచ్చారన్నారు. కెమెరాలు, దీపాలు కూడా ఏర్పాటు చేస్తున్నారని, ఇవన్నీ వస్తే చిలకలూరిపేట పట్టణం కొత్తనగరాన్ని తలపించే పరిస్థితి ఉందన్నారు. బైపాస్ రహదారి పూర్తయి 5,500 టిడ్కో ఇళ్లల్లోకి లబ్ధిదారులు చేరిపోతే చిలకలూరిపేట పట్టణం గుంటూరుకు ధీటుగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందన్నారు. ఈ నవంబరులో ఈ బైపాస్ రహదారిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా ప్రారంభించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. పట్టణంలో రహదారుల పైకి నీరు రాకుండా ఉండేందుకు ఓగేరు నుంచి కుప్పగంజి వాగులోకి డ్రైన్లు ప్రవహించేలా చేస్తామన్నారు. అనంతరం మాట్లాడిన పీడీ పార్వతీశం బైపాస్ రహదారి నిర్మాణాన్ని అక్టోబరు 31 నాటికి పూర్తి చేసేలా శరవేగంగా పనులు జరుగుతున్నాయని, గడువు నాటికి అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామనే నమ్మకం కూడా ఉందన్నారు. ప్రాజెక్టు మొత్తం వీడియో సర్వైలెన్స్ కోసం ఆటోమేటిక్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఏటీఎంఎస్) ఏర్పాటు చేస్తున్నామన్నారు. కెమెరాల ద్వారా ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్ . మాజీ జిడిడిసిసి బ్యాంక్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా. మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు.గట్టినేని రమేష్.కందుల రమణ.కే

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

### - డీఎస్పీ రత్నకర్ రామరాజు





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 27**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని కనిగిరి డీఎస్పీ రత్నాకర్ రామరాజు అన్నారు. కనిగిరి పట్టణంలో మంగళవారం కనిగిరి సిఐ షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్ ధారణ వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తూ పోలీస్ సిబ్బంది, యువత బైకు ర్యాలీ నిర్వహించారు. పామూరు బస్టాండ్ నుంచి కనిగిరి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ రామరాజు మాట్లాడుతూ రైడర్లు మాత్రమే కాకుండా పిలియన్ రైడర్లు కూడా హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించడమే ర్యాలీ యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించుకొని తమ ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. కనిగిరి సిఐ షేక్ ఖాజావలి మాట్లాడుతూ హెల్మెట్ భారం కాదని అది మన బాధ్యత అని తెలిపారు. మోటారు వాహనాల చట్టం పై అవగాహన కలిగించారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించని వారికి రూ.1000 జరిమానా విధించడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో హనుమంతునిపాడు ఎస్ఐ శివనాగరాజు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం ముందడుగు

### ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధితో పాటు
### అవినీతి రహిత పాలన
### వైసీపీ పాలనకు, కూటమి పాలనకు
### మధ్య వైవిధ్యం ప్రజలు గమనిస్తున్నారు
### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట టెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 27**

కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి మూడు నెలలు అవ్వకుండానే హామీల అమలులో ముందడుగు వేస్తుందని, ప్రజా రంజక పాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారద ర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని ఇచ్చిన హామీని 100శాతం నెరవేరస్తున్నారని వెల్లడించారు. వైసీపీ పాలనకు కూటమి పాలనకు మధ్య వైవిధ్యం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. . ఐదేళ్లపాలనలో వ్యవస్థలన్నీ నాశనంచేసి అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చారని ఇప్పుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఇతర మంత్రులు తమ శక్తులన్ని ధారపోస్తున్నారన్నారని వెల్లడించారు.

**శరవేగంగా హామీల అమలు...:** కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రారంభించిందన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించారని, . ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, పింఛన్లను రూ.4 వేలకు పెంచడం, నైపుణ్య గణన నిర్వహించడం, పేదలకు నాణ్యమైన ఆహారాన్ని రూ.5లకు అందిం చేందుకు అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం, ఉచిత ఇసుక వంటి వివిధ చర్యలతో తన ప్రజా కేంద్రీకృత పరిపాలనకు శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. గత ప్రభుత్వ దుష్పరిపాలన, ఐదేళ్లలో వ్యవస్థల విధ్వంసం, విపరీతమైన అవినీతి, నిధులు వినియో గంలో అంతరాలు, దుర్వినియోగం మూలంగా రాష్ట్ర ఖజానాకు వాటిల్లిన నష్టం, సహజ వనరుల దోపిడీ తదితర అంశాలను వివరిస్తూ కూటమి సర్కారు శ్వేతపత్రాలు విడుదల చేసిందని చెప్పారు. వైసీపీపాలనలో రాక్షస, నియంతృత్వ, అవినీతి, అరాచకపాలనవల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని గుర్తు చేశారు. వాటిని సరిచేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పోలవరం వెళ్లి అక్కడ వాస్తవ పరిస్థితులు పరిశీలించి నిపుణులతో చర్చించిపోలవరం నిర్మాణానికి రంగం సిద్ధమైందన్నారు. రాజధాని అమరావతిలో పనులు ఊపందుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని హామీలు నెరవేర్చటానికి కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా తీసుకుని ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, అవినీతి రహిత పాలన అందిస్తుందన్నారు.

## ప్రత్తిపాటి గెలుపుతో మొక్కు చెల్లించుకున్న ఐటీడీపీ అధ్యక్షుడు మణికుమార్





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 27:**

ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగా, చిలకలూరిపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావు భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ ఐటీడీపీ అధ్యక్షుడు అమరా మణికుమార్ మొక్కు చెల్లించుకున్నారు. చిలకలూరిపేట పట్టణంలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మోకాళ్లపై ప్రదక్షిణలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి పుట్టినరోజును పురస్కరించుకొని ఆమె పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు సీఎం, ప్రత్తిపాటి పుల్లారావు ఎమ్మెల్యే అయితే మొక్కు చెల్లించుకుంటానని మణికుమార్ మొక్కుకున్నారు. ఈ సందర్భంగా మణికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావును గెలిపించినందుకు చాలా సంతోషంగా ఉందని, చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించిన.. ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 27**

నాదెండ్ల మండలంలోని సాతులూరు రైల్వే స్టేషన్ పరిధిలోగల రైల్వే గూడ్స్ షెడ్ యొక్క పని పురోగతిని సమీక్షించటానికి పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అత్యంత త్వరగా ఈ యొక్క రైల్వే గూడ్స్ షెడ్ అందుబాటులోకి రావాలని రైల్వే శాఖ ఎస్ డి ఎమ్ ని కోరారు. దానికి వారు స్పందిస్తూ సెప్టెంబర్ 10 తేదీ కల్లా ఉపయోగం లోకి వచ్చే విధంగా సంబంధిత పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆథరైజేషన్ లెటర్ సహాయంతో సాతులూరు గూడ్స్ షెడ్ నకు ఎరువుల సరఫరా కొరకు కేంద్ర ప్రభుత్వం వద్ద కావలసిన అనుమతులను తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ రైల్వే గూడ్స్ షెడ్ నందు ఇతర అవసరాలు కావలసిన మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని రైల్వే ఎస్ డి ఎం ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఏడీఏ రవికుమార్ నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మస్తానమ్మ మండల వ్యవసాయ అధికారి ఏ. హరిప్రసాద్, నాదెండ్ల



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు పల్లి సత్యనారాయణ , హోల్ సేల్ ఎరువుల డీలర్లు, అవేజ్ గూడెం ఇన్చార్జులు, లారీ అసోసియేషన్ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు మీదకు వదిలితే ఇక అంతే సంగతులు, యజమానులు జాగ్రత్తగా ఉండాలి లేకుంటే చర్యలు తప్పవు

### మున్సిపల్ కమిషనర్ సీ హెచ్ గోవిందా రావు

**చిలకలురిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 27**



స్థానిక పురపాలక సంఘ పరిదిలో ఆవులు, పందుల, యజమానులు తమ ఇంటి పరిసరాల్లోనే కట్టడి చేసుకోవాలని, రోడ్ల మీదకు వదిలితే వాటిని పురపాలక సిబ్బంది స్వాధీనం చేసుకుంటారని మునిసిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు మంగళవారం నాడు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రకటన ద్వారా ప్రజలకు స్పష్టంగా తెలియజేయనది ఏమనగా. పట్టణములో ప్రధాన రోడ్ల పై ఆవులను సదరు యజమానులు ఇష్టానుసారం వదిలి వేయడంవలన వాహన దార్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని సమయాల్లో తీవ్ర ప్రమాదాలు కూడా జరుగుతున్నాయిన్నారు పురపాలక సంఘ ప్రధాన రోడ్ల మీద సంచరించుచున్న పందుల నియంత్రణకు హైకోర్టు ఆదేశాల మేరకు, మునిసిపల్ చట్టం 1995 సెక్షన్ 510ప్రకారం పందుల పెంపకందార్లు పురపాలక సంఘం నుండి లిఖిత పూర్వక అనుమతులు, లైసెన్స్ కల్గి ఉండాలన్నారు అలాగే మునిసిపల్ చట్టం 1995సెక్షన్ 255 ప్రకారం స్వంత నివాసములో ప్రజలకు ఇబ్బంది కలగజేయు ప్రజా ఆరోగ్యానికి హానికరమైన ఎటువంటి జంతువులను తన నివాసము లేదా గృహ ప్రాంగణము లో కలిగి ఉండడానికి వీలు లేదని, అటువంటి పందులు,ఆవులు, పెంపుడు కుక్కలు రోడ్ల మీదకు వస్తే వాటిని ప్రజారోగ్యదృష్ట్యాది. 10.09.2024తర్వాత పురపాలక సిబ్బంది స్వాదినం చేసుకొని, పురపాలక సంఘ బందెల దొడ్డికి తరలించడం జరుగుతుంది అని అదే విధముగా సదరు యజమానులకు జరిమానాలు విధించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడము జరుగుతున్నది అని, కావున ది.10.09.2024 లోపు మీ యొక్క పందులు,ఆవులు, పెంపుడు కుక్కలు రోడ్ల మీదకు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసుకోనవలసినదిగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు ప్రకటన ద్వారా తెలియజేయాడమైనది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# గుడివాడ అమర్ అక్రమ కట్టడాన్ని ఎందుకు కూల్చడం లేదు

**అధికారులు ఇప్పటికీ వైసీపీ సేవలో తరిస్తున్నారు -విశ్వేశ్వరాయ నగర్ లో రోడ్డుపై డివైడర్లు ఏర్పాటు చేసి**

**ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు -తక్షణమే ఆ డివైడర్లను ఆగస్టు 30 లోగా తొలగించాలి**

**లేనిపక్షంలో ప్రజలే ఉద్యమంగా తరలివచ్చి తొలగించాలని తెలుగు శక్తి పిలుపు -తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సూటి ప్రశ్న**






**విశాఖ సిటీ పెన్ పవర్ ఆగస్టు 27**

రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు నెలలు గడిచిపోయినా అధికారులు మాత్రం వైసీపీ సేవలో ప్రసన్నం అవుతున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. మంగళవారం గాజువాక లోని బెస్ట్ వెస్ట్రన్ రామచంద్ర హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ.గతంలో పల్లా శ్రీనివాసరావుకు చెందిన కట్టడాన్ని కూల్చివేసిన అధికారులు" కోడిగుడ్ల శాఖ" మాజీ మంత్రి గుడివాడ అమర్ విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. పంతులు గారి మేడ సమీపంలో అక్రమ కట్టడానికి కేవలం నోటీసు ఇచ్చి మమ అనిపించారన్నారు. ఈ పరిస్థితుల్లో తక్షణమే మార్పు రావాలన్నారు. ఇదిలా ఉండగా శ్రీనగర్ సమీపంలోని విశ్వేశ్వరయ్య వద్ద రహదారిని వన్వేగా మార్చి వేశారన్నారు. దీనివల్ల సుమా రు 5000 కుటుంబాల వారు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, విలువైన సమయంతో పాటు ఇంధనాన్ని అదనంగా కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి డివైడర్లను తొలగించా లని డిమాండ్ చేశారు. నగరంలోని సిరిపురం జంక్షన్ లో మాజీ ఎం.పీ ఎం.వి.వి.సత్యనారాయణ తన స్వార్థ ప్రయోజనాల కోసం అదే విధంగా డివైడర్లను ఏర్పాటు చేశారు అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తక్షణమే సిరిపురం జంక్షన్ లోని డివైడర్లను తొలగించి ప్రజల కష్టాలను నివారించారన్నారు. కానీ విశ్వేశ్వరాయ నగర్ లో మాత్రం ప్రజల కష్టాలు ఇంకా కొనసాగు తూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 30 వ తేదీలోగా డివైడర్లను తొలగించకపోతే ప్రజలే ఉద్యమంగా తరలివచ్చి వాటిని తొలగిస్తారని.. పెద్ద సంఖ్యలో స్థానికులు తరలిరావాలని బి.వి.రామ్ పిలుపునిచ్చారు.ఏనాడు పదవుల కోసం పనిచేయలేదు, తాను ఏనాడు పదవుల కోసం పనిచేయలేదని కేవలం పార్టీ బలోపేతా నికి మాత్రమే తనవంతుగా కృషి చేశానని మండవ జ్యోతి అన్నారు. మన టిడిపి యాప్ ద్వారా కంటెంట్ ప్రజలకు చేరు వేయడంలో అత్యధిక పాంట్లు సాధించినందుకు నారా లోకేష్ ద్వారా ప్రశంస పత్రం మరియు అభినంద నలు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ అన్న ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. 78 వ వార్డు టి.డి.పి అధ్యక్షుడు కొల్లి శివ నాగేశ్వరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి ఎప్పుడు కూడా తగిన గుర్తింపు ఉంటుం దన్నారు.అనంతరం మండవ జ్యోతిను తెలుగు శక్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, జి.అచ్యుతరామయ్య, మన్యం ధీరుడు నిర్మాత మరియు హీరో ఆర్.వి.వి.సత్యనారాయణ, బొల్లినేని వెంకటేశ్వరరావు, అల్లూరి విష్ణువర్ధన్, గుమ్మిడి నరేంద్ర, ఏ.మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాటాలు ఉద్రుతం చేయాలి సి.పి.ఎం

**కూటమి ప్రభుత్వం ద్రుష్టి సారించి తిరిగి పేదలకు భూములు అప్పగించాలనీ డిమాండ్**



**విశాఖ సిటీ పెన్ పవర్ ఆగస్టు 27**

వి మాడుగుల ,భూ పోరాటాలు ఉద్రుతం చేయాలని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శంకర్రావు పిలుపు నిచ్చారు, మంగళవారం శంకరం పంచాయతీ లో సి.పి.ఎం మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి అధ్యక్షతన మండల పార్టీ విస్రుత స్తాయి సమా వేశం జరిగింది, అనంతరం వారు మాట్లాడా రు ,పంచాయతీ లోని అసైన్డ్ భూములు అన్యా క్రాంతం అయి పోతున్నాయని తెలిపారు పట్టణ ప్రాంతానికి చేందిన ధనవంతు లు 9/77 ఎక్టా ను ఉల్లంఘించి అసైన్డ్ భూములు అడ్డగోలుగా కోనుగోలు చేసెస్తున్నా రని,ఇది పూర్తిగా చట్టవ్యతిరేకమైన చర్యని తెలిపారు, దీనిపై నూతన ప్రభుత్వం ద్రుష్టి సారించి తిరిగి పేదలకు భూములు అప్పగించాలని, డిమాండ్ చేసారు, ఓమ్మలి పంచాయతీ లో ఉరలోవ కోండచుట్టు 450 మందికి పట్టాలు ఇచ్చారని అడ్డుకొండ. కొప్పు కొండమ్మ కొండ. నాగళ్ళ కొండ. భూముల లో అనేక మంది రైతులు సాగు చేస్తూ ఉన్నారని పది ఎళ్ళు గడుస్తున్న అస్లైన్ చేయలెదని తెలిపారు,దీనిపై వి మాడుగుల తహశీల్దార్ ప్రిన్సిపల్ సెక్రటరీకి లేటర్ పెట్టారని తెలిపారు దినికి అతిగతి లెదన్నారు,మండలంలోని ఇటువంటి సమస్యలు వందలు సమస్యలు ఉన్నాయని తెలిపారు విటి పరిష్కారం కోరకు పోరాటాలు నిర్వహస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సి.పి.ఎం మండల నాయకులు కె భవానీ, కె. దేవదాసు. మర్రి క్రిష్ణ. రవికుమార్ విజయశాంతి. మత్సరాజు. జాని. అదిక సంఖ్యలో మహిళలు గిరిజనులు పల్గోన్నారు.

# వినూత్న రీతిలో విద్యార్థులు నిరసన దీక్ష

**ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కరించాలి**

**ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో జీ.వీ.ఎం.సీ గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష.**

**ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు పెంచాలి**

**పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి.**

**ప్రభుత్వ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ కమాటి ట్యూటర్ వాచ్మెన్, కుక్ పోస్టులు పర్తి చేయాలి.**

**ప్రైవేట్ పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చెయ్యాలి.**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి.**

**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 27 :**

రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జీ.వీ.ఎం.సీ గాంధీ విగ్రహం వద్ద వినూత్న రీతిలో కూరగాయలతో విద్యార్థులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ.ఐ.ఎస్. ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వి ఝాన్సన్ బాబు, జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు మెరుగైన వసతి , పౌష్టిక ఆహారం కల్పించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్లో పెడుతున్న భోజనం మూడు పూట లకి ?90 రూపాయలు అవుతుం దని ప్రభుత్వం చెప్తుందని అటువంటిప్పుడు ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు 53 రూపాయలు ఏ విధంగా సరిపోతాయో ఆలోచించాలని అన్నా రు. ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టల్లో ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి 2500 పెంచాలి.ప్రస్తుత ధరలకి అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి పెండింగ్లో ఉన్న కాస్మోటిక్స్ మెస్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శాశ్వత భవనాలు కేటాయించాలన్నారు.పీజీ విద్యార్థులు శాపం గా మారిన జీవో నెంబర్ 77 రద్దుచేసి ఫీజు రియంబర్స్మెంట్ వచ్చే విధంగా చూడాలని వారి కోరారు. ప్రభు త్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు మధ్యా హ్న భోజన పథకం అమలు చేసి విద్యార్థుల



సమస్యలు పరిష్క రించాలని సందర్భంగా తెలిపారు. లేని పక్షంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వ ర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతా మని తెలిపారు. అనంత రం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్ని ఏ.ఐ.ఎస్.ఎఫ్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి మెనూసక్ర మంగా అమలు చేయని వార్డెన్స్ మరియు తనిఖీలు చేయని తదితర అధికారుల పై చర్య లు తీసుకొనేలా ముందుకు వెళ్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షు డు ఎన్ శ్రీను, జిల్లా సమితి సభ్యులు శేఖర్,గ్రేస్ ప్రకాష్,కిరణ్,మధు,యేసయ్య, నూతన్ ప్రసాద్, దివ్య విద్యార్థులు అధి సంఖ్యలో పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు అధునికీకరిస్తాం

**సెప్టెంబరు నెలాఖరుకు టి.డి.ఆర్. బాండ్ల విచారణ కొలిక్కి**

**వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలు నిర్వీర్యం**

**రుషికొండ భవనాల వినియోగం పై సీ.ఎం నిర్ణయిస్తారు**

**మున్సిపల్ మంత్రి నారాయణ**

విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 27 :

కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ సమీపంలోని చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే ప్లాంట్ ను మున్సిపల్ మంత్రి పి.నారాయణ మంగళవారం సందర్శించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు తో కలిసి ప్లాంట్ లోని అన్ని విభాగాల ను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్ లో నారాయణ కామెంట్స్, వేస్ట్ టు వెల్త్ కింద రాష్ట్రంలో చేపట్టిన మొదటి ప్రాజెక్టు ఇదే,విశాఖపట్నం విస్తీర్ణంలోనే ఉన్న సింగపూర్ లో 4 వేస్ట్ ప్లాంట్లు, కోటి జనాభా గల టోక్యోలో 48 డివిజన్లకు 49 వేస్ట్ ప్లాంట్లు ఉన్నాయి. 13 ఉమ్మడి జిల్లాల్లో 13 వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని సీ.ఎం చంద్ర బాబు నాయుడు ఆలోచన. 1,500 టన్నుల సామర్థ్యం తో విశాఖ ప్లాంట్, వెయ్యి టన్నుల సామర్థ్యంతో గుంటూ రు ప్లాంట్ ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తు న్నాయి.చైనా, జపాన్ లలో భారీ భవంతుల మధ్యనే డంపింగ్ యార్డులు ఉంటాయి గానీ ఎలాంటి దుర్వాసన రాదు. కానీ విశాఖ ప్లాంట్ లో మాత్రం ఇంకా కొంత దుర్వాసన వస్తోంది. అది కూడా రాకుండా చూడాలని జిందాల్ సంస్థకు ఆదేశం.వై.సీ.పీ ప్రభుత్వంలో వ్యవస్థల న్నీ నిర్వీర్యమైపోయా యి. అయిదేళ్లలో మంత్రు లు గానీ ఎమ్మెల్యేలు గానీ డంపింగ్ యార్డ్ ను సందర్శించిన పాపాన పోలేదు.



ఆరు నెలల్లో మునిసిపాలిటీ గాడిలో పెడతాం.15 వ ఫైనాన్స్ కమిషన్ మొదటి విడతలో రాష్ట్రానికి విడుదల చేసిన రూ.454 కోట్ల నిధులు మున్సిపాలిటీ లకు ఖర్చు చేయజేయక పోవడంతో రెండో విడత రూ.300 కోట్ల నిధులు విడుదల కాలేదు. 2021లో రూ.298 కోట్ల స్వచ్ఛ భారత్ నిధుల కు మ్యాచింగ్ గ్రాంట్ పూర్తిగా ఇవ్వకపోవ డంతో మురిగిపోయాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచి పోయిన కేంద్ర నిధులను రప్పించే ప్రయత్నం చేస్తున్నాం తణుకులో రూ.59 కోట్ల టి.డి.ఆర్. బాండ్లకు గాను రూ.730 కోట్ల బాండ్లను విడుద ల చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం అక్రమ టి.డి. ఆర్.లపై కమిటీలు నియమించాం.వచ్చే నెలాఖ రుకు టి.డి.ఆర్. వ్యవహారం ఒక కొలిక్కి వస్తుం ది. 203 అన్న క్యాంటీన్లలో 202 భవనాలు సిద్ధంగా ఉన్నాయి. ఆగస్టు 15 న 100 క్యాంటీ న్లు ప్రారంభించాం. సెప్టెంబర్ 13 న మరో



75 ప్రారంభించనున్నాం. ఇసుక కొరత సమస్య అక్టోబర్ 15 నాటికి తీరుతుంది. రుషికొండ భవనాలు దేనికి వాడాలనేది ముఖ్యమంత్రి నిర్ణయిస్తారు.. పార్కులు, ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలను తొందర్లో కూల్చేస్తాం.13 జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ప్రణాళిక సిద్ధం చేశారు.ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కామెంట్స్:తీవ్రమైన దుర్వాసన వస్తుందనే ఉద్దేశంతో డంపింగ్ యార్డును కాపులుప్పాడ నుంచి తంగుడిబిల్లి తరలించాలని 2014 లో ప్రతిపాదించాం. ప్లాంట్ ను మరింత ఆధునికీక రించి ఎలాంటి దుర్వాసన రాకుండా చూడాలి. వేస్ట్ ప్లాంట్ ను ఆదాయ మార్గంగానే కాకుండా సామాజిక బాధ్యతగా కూడా చూడాలి.విశాఖ స్టీల్ ప్లాంట్ లో గణనీయంగా పచ్చదనం పెంచడం వల్ల సిటి కంటే అక్కడ 2-3 డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది. డంపింగ్ యార్డ్ దగ్గర కూడా ఆ స్థాయిలో పచ్చదనం పెంచాలి. జి.వి.ఎం.సి. కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## భక్తులకు కనీస వసతులు

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 27**

సింహాచలం సమీపంలోని భైవరకోన వద్ద భక్తులకు కనీస వసతులు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం సింహా చలం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, ఇతర అధికా రులు కలెక్టర్ ను తన ఛాంబర్లో కలిసి భైరవకోన స్థితిగతులను, అమావాస్య సమయంలో భక్తుల రద్దీ, ఇతర వివరాలను వెల్లడించారు. ఈ క్రమం లో భక్తులకు కల్పించాల్సిన కనీస వసతులపై కలెక్టర్ వారికి సూచించారు. తాగునీరు సమకూ ర్చాలని, రాత్రి పూట ఇబ్బందులు కలగకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా పోలీసుల సహకారం గస్తీ ఏర్పా టు చేసుకోవాలని, భక్తులు సేద తీరేందుకు అనువుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఏఎస్ఐ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన జిల్లా ఎస్పీ దీపిక



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 27**

అనారోగ్యంతో మృతి చెందిన సబ్బవరం పిఎస్ ఏఎస్సై జి.రామునాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ దీపిక ఐపీఎస్ అందజేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో దీపిక ఐపీఎస్ ఏఎస్సై 758, జి.రాము నాయుడు, సబ్బవరం పోలీస్ స్టేషన్ పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మరణించారు. వీరి భార్య లక్ష్మి కు విడో ఫండ్ రూ.50వేలు, ఫ్లాగ్ ఫండ్ నుండి రూ.25వేలు నగదు చెక్ లను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో పని చేస్తూ మృతి చెందిన ఏఎస్సై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని, పోలీసు శాఖ తరఫున అన్ని రకాలగా సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ బి.శారద, ఏఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా సింహాచలం స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 27**

శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

### కృష్ణాష్టమి సందర్భంగా..
### గోపూజ నిర్వహించిన ఈవో ఎస్ శ్రీనివాస్ మూర్తి




**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 27**

శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో మంగళవారం కృష్ణాష్టమి సందర్భంగా ఉదయం 8 గంటలకు కృష్ణాపురం గోశాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ముందుగా ఆలయ అర్చకులు వేద పండితులు కృష్ణుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానికులు ఆలయ సిబ్బంది విశ్వహిందూ పరిషత్ సభ్యులు పూడి పెద్ది శర్మ తదితరులు హాజరై భక్తిశ్రద్ధలతో గోమాతను పూజించారు వీరికి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా..
## రక్తదాన శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు




**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 27**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా 88వ వార్డులో ప్రతి సంవత్సరం జరిపే రక్తదాన శిబిరం పోస్టర్ ను పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే, విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మా నాయకుడు పవన్ కళ్యాణ్ కి సేవా కార్యక్రమాలంటే చాలా ఇష్టం, అటువంటి కార్యక్రమాల నిరంతరం పాలుపంచుకుంటున్న పవన్ కళ్యాణ్ అభిమానులకి, జనసేన పార్టీ సభ్యులకి ధన్యవాదాలు తెలుపుతూ, ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్గనైజర్, మా నాయకులకు అందరికీ కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు. 88వ వార్డు వెద్దుళ్ళ నరవ గ్రామంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం మరియు మెడికల్ క్యాంపులో ఎక్కువ సంఖ్యలో ప్రజలు, జనసేన పార్టీ సభ్యులు మరియు అభిమానులు పాల్గొని, ఈ సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 88వ వార్డు అధ్యక్షులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్, స్థానిక నాయకులు మోటూరి కనకరాజు, శ్రీను, నూకరాజు, చిన్నారావు, అశోక్, చలం, గవర శ్రీను, నరేష్, శ్రీను, ప్రవీణ్, కార్తీక్ పాల్గొన్నారు.

## జెర్రేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునికరించండి!

**నాలుగు పంచాయతీలకు ఒకటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**
**టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తూరు కొండలరావు**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ ఆగస్టు 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జెర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిస్థాయిలో ఆధునికరించాలని గూడెం కొత్తవీధి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పొత్తూరు కొండలరావు కోరారు. నాలుగు గ్రామపంచాయతీలకు ఒకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జెర్రలలో ఏర్పాటు చేయడం వలన రోగులకు ఈ ఆరోగ్య కేంద్రం సరిపోవడంలేదని దీనికి అదనపు భవనాలను నిర్మించి పూర్తిస్థాయిలో ఆధునికరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ బాషా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జెర్రెల,వంచుల,మొండిగడ్డ, అమ్మవారి దారకొండ గ్రామ పంచాయతీలకు చెందిన వందలాది మంది రోగులు నిత్యం ఈ ఆరోగ్య కేంద్రానికి రావడం వలన సరైన వసతులు లేక రోగులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ విషయంపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అధికారులు చర్యలు తీసుకొని జెర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునికరించి అదనపు భవనాలను నిర్మించాలని ఆయన కోరారు.

# పలు మౌలిక సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశం





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 27 :**

జీవీఎంసీ 91వ వార్డు, పాత గోపాలపట్నం, హరిజన కాలనీ, 89వ వార్డు, చంద్రనగర్, 56వ వార్డు చాకలి గెడ్డ, 57వ వార్డు శ్యామ్ నగర్ కాలనీ మరియు 92వ వార్డు వెంకటాపురంలో రైల్వే మరియు జీవీఎంసీ అధికారులతో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు రోడ్ నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, పైపులైన్ పనులు నిర్మాణం చేపట్టాలని, చంద్రనగర్ అండర్ పాత్ మార్గంలో నీటి నిల్వలు నిర్మూలానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా వెంకటాపురం నుండి కొత్తపాలెం 5మాదాల రోడ్ నిర్మాణం మరమ్మతులు, 56వ వార్డ్ చాకలి గెడ్డ ప్రాంతంలో గెడ్డలో వ్యర్థాలు నిర్మూలానకు చర్యలు తీసుకోవడం, అండర్ పాత్ మార్గంలో నీటి నిల్వలు నిర్మూలానికి తగు చర్యలు తీసుకోవడం 57వ వార్డ్ శ్యామ్ నగర్ కాలనీ ప్రాంతంలో రోడ్, కాలువలు నిర్మాణం కొరకు అధికారులకు సూచించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, శరగడం రాజశేఖర్, రైల్వే అధికారులు, జీవీఎంసీ అధికారులు, మరియు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు బొడ్డేటి విజయ్, నందవరపు సోములు, బంగారు తులసిరామ్, కంపర ఆనంద్, పెంటకోట అజయ్, నరవ అనూష, ప్రదీప్, లత, పద్మ , పెప్సీ రమణ, డాడీ సురేష్, గొంతున శ్రీను, గవ్వ భాస్కర్, తతబాబు, నునేల రామారావు, పట్నాల అరుణ్, రంజిత్, శేఖర్, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# అధికారులు ఇప్పటికీ వైసీపీ సేవలో తరిస్తున్నారు

*-విశ్వేశ్వరాయ నగర్ లో రోడ్డుపై డివైడర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు*
*-తక్షణమే ఆ డివైడర్లను ఈ నెల 30 లోగా తొలగించాలి*
*- ప్రజలే ఉద్యమంగా తరలివచ్చి తొలగించాలని తెలుగు శక్తి పిలుపు*
*- పంతులుగారి మేడ సమీపంలో గుడివాడ అమర్ అక్రమ కట్టడాన్ని ఎందుకు కూల్చడం లేదు*
*-తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సూటి ప్రశ్న*

**గాజువాక పెన్ పవర్,ఆగస్ట్ 27**

రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు నెలలు గడిచిపోయినా అధికారులు మాత్రం వైసీపీ సేవలో ప్రసన్నం అవుతున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. మంగళవారం గాజువాక లోని బెస్ట్ వెస్టన్ రామచంద్ర హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గతంలో పల్లా శ్రీనివాసరావుకు చెందిన కట్టడాన్ని కూల్చివేసిన అధికారులు కోడిగుడ్ల శాఖ మాజీ మంత్రి గుడివాడ అమర్ విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. పంతులు గారి మేడ సమీపంలో అక్రమ కట్టడానికి కేవలం నోటీసు ఇచ్చి మమ అనిపించారన్నారు. ఈ పరిస్థితుల్లో తక్షణమే మార్పు రావాలన్నారు. ఇదిలా ఉండగా శ్రీనగర్ సమీపంలోని విశ్వేశ్వరయ్య వద్ద రహదారిని వన్వేగా మార్చి వేశారన్నారు. దీనివల్ల సుమారు 5000 కుటుంబాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విలువైన సమయంతో పాటు ఇంధనాన్ని అదనంగా కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి డివైడర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. నగరంలోని సిరిపురం జంక్షన్ లో మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణ తన స్వార్థ ప్రయోజనాల కోసం అదేవిధంగా డివైడర్లను ఏర్పాటు చేశారు అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తక్షణమే సిరిపురం జంక్షన్ లోని డివైడర్లను తొలగించి ప్రజల కష్టాలను నివారించారన్నారు. కానీ విశ్వేశ్వరాయ నగర్ లో మాత్రం ప్రజల కష్టాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 30వ తేదీలోగా డివైడర్లను తొలగించకపోతే ప్రజలే ఉద్యమంగా తరలివచ్చి వాటిని తొలగిస్తారని.. పెద్ద సంఖ్యలో స్థానికులు తరలిరావాలని బి.వి.రామ్ పిలుపునిచ్చారు. తాను ఏనాడు పదవుల కోసం పనిచేయలేదని కేవలం పార్టీ బలోపేతానికి మాత్రమే తనవంతుగా కృషి చేశానని మండవ జ్యోతి అన్నారు. మన టిడిపి యాప్ ద్వారా కంటెంట్ ప్రజలకు చేరువేయడంలో అత్యధిక పాంట్లు సాధించినందుకు నారా లోకేష్ ద్వారా ప్రశంస పత్రం మరియు అభినందనలు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్న ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. 78 వ వార్డు టిడిపి అధ్యక్షుడు కొల్లి శివ నాగేశ్వరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి ఎప్పుడు కూడా తగిన గుర్తింపు ఉంటుందన్నారు.అనంతరం మండవ జ్యోతిను తెలుగు శక్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, జి.అచ్యుతరామయ్య, మన్యం ధీరుడు నిర్మాత మరియు హీరో ఆర్.వి.వి.సత్యనారాయణ, బొల్లినేని వెంకటేశ్వరరావు, అల్లూరి విష్ణువర్ధన్, గుమ్మిడి నరేంద్ర, ఏ.మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



### రహదారుల్లో విచ్చలవిడిగా పశువులు
## వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, చింతపల్లి,పెన్ పవర్,ఆగస్టు 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో పశువులను విచ్చలవిడిగా వదిలేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.మంగళవారం సాయంకాలం జీసిసి పెట్రోల్ బంక్, కొత్త బస్టాండ్ పరిధిలో పశువులు విచ్చలవిడిగా రోడ్డుపైకి రావటంతో ప్రయాణం చేసే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. పశువుల వలన వాహనదారులకు, పాదచారులకు ఏదైనా ప్రమాదం పొంచుతుందోమని బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. పశువుల యొక్క యజమానులు పశువులను రోడ్ల పైన వదిలేయడంతో యజమానులకు పంచాయతీ అధికారులు తెలియజేయాలని పలువురు కోరుతున్నారు.


## విద్యుత్ ఘాతానికి గురైన విద్యుత్ సహాయకునికి ఆర్థిక సాయం అందించిన చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్



**చింతపల్లి ఆగస్టు 27 పెన్ పవర్**

చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్ర గాయాల పాలైన విద్యుత్ సహాయకుడు గుళ్ళేలి లక్ష్మణ్ కు మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని పంచాయతీ తరపున చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, ప్రాంతీయ ఆసుపత్రి తరపున సూపర్డెంట్ ప్రభావతిలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం మెయిన్ బోర్డును తనిఖీ చేస్తుండగా దురదృష్టవశాత్తు సార్ట్ సర్క్యూట్ అయ్యి పంచాయతీ ఒప్పంద విద్యుత్ సహాయకుడిగా ఉన్న విద్యుత్ సహాయకుడు లక్ష్మణ్ కు చేతులు, ముఖానికి తీవ్ర గాయాలు అవ్వడంతో వైద్యాధికారులు మెరుగైన వైద్య సేవల నిమిత్తం విశాఖ కేజీహెచ్ కు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, సూపర్డెంట్లు మాట్లాడుతూ దురదృష్టవశాత్తు జరిగిన ఈ ఘటనలో విద్యుత్ సహాయకుడు గాయపడటం విచారకరమన్నారు. బాధితుడు కోలుకునేంతవరకు అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వలి, ఆసుపత్రి వైద్యులు చంద్రశేఖర్, బాధితుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శిశు విక్రయాలుకు పాల్పడితే వారి పై కఠిన చర్యలు.కేసలి అప్పారావు

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 27 :**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఎక్కడైనా శిశు విక్ర యాలు జరిపిన వారిపై కేసులు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు హెచ్చరిం చారు. మంగళవారం విశాఖపట్నం లో ఇటీవల కాలంలో శిశు విక్రయాలులో భాగంగా 9 మంది చిన్నారులును గుర్తించి వారిని శిశు గృహ లో సంరక్షణ కల్పించిన నేపథ్యంలో ఈ రోజు సందర్శించి జరిగిన సంఘటన పై ఆరా తీయ డం జరిగింది.ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో తరచుగా శిశు విక్రయాలు జరుగుతున్నట్లు కమిషన్ దృష్టికి రావడం జరుగుతుందని అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంతేకాకుండా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సంబంధిత అధికా రులు అనగా వైద్య ఆరోగ్య సిబ్బందికి, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ, సచివాలయం సిబ్బంది,స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ విద్యా శాఖ మొదలగు శాఖలు కు కీలక ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. చట్టబద్ధమైన దత్తత గురుంచి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.శిశుగ్రహ కేంద్రాన్ని సచివాలయం సిబ్బంది అయిన మహిళా సంరక్షణ కార్యదర్శి,ఆరోగ్య కార్య కర్తలు తరచుగా సందర్శించాలని సూచిం చారు. అపరిచితులు, ఇతరులును అనుమ తించరాదని ,సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని.అంకిత భావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీ.డీ.పీ.వో ఎం.వి.ఆర్ కుమారి,శిశు గృహ మేనేజర్ ఏ సుజాత. సోషల్ వర్కర్ ఎస్ వీ రామ లక్ష్మి మహిళా సంరక్షణ కార్యదర్శి భవాని పాల్గోన్నారు.



# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

**అరకులోయ పెన్ పవర్ 27**

అరకులోయ మండలంలోని బొండం పంచాయతీ రంపుడువలస, మజ్జివలస,బొండం పాఠశాలలోని దాతల ఆర్థిక సహాయంతో మంగళవారం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో 80 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5 నోట్ బుక్స్ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు సుంకర మెట్ట సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్య అనేది చాల ఖర్చుతో కూడుకున్నదాన్ని అన్నారు. నిరు పేద గిరిజన విద్యార్థులు నోట్ బుక్స్ కొనుక్కోవడానికి ఆర్థిక స్థోమత లేక కొనుక్కోలేరన్నారు.చెడు వ్యసనాలు వైపు వెళ్లకుండా మంచిగ చదువు కొని ఉన్నత స్థాయి చదువులు చదివి గొప్ప గొప్ప ఉద్యోగాలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి గత్తుం బుజ్జి బాబు, మండల నాయకులు కె అప్పన్న,కిల్లో బుజ్జిబాబు,జి సత్యరావు,జి వెంకటరమణ రంపుడు వలస,మజ్జివలస, బొండం పాఠశాల ఉపాధ్యయులు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.